నవతెలంగాణ మహబూబ్‌నగర్

1 | గురువారం 5 జనవరి 2023



నిధుల్లేక నిలిపివేత

- నిధుల్లేక అర్థాంతంగా పంచాయతీ భవనాలు.
- సమావేశాలు అద్దె భవనాలలో..

బాలానగర్ :రాజాపూర్ మండల పరిధిలోని అగ్రహారం పొట్లపల్లి .రంగారెడ్డి కూడా. మల్లేపల్లి. గ్రామాలల్లో నిధులు లేక నిలిచిపోయిన పంచాయతీ భవనాలు ప్రభుత్వ ఆదేశాలనుసారం నిర్మిస్తే రూ. 20 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయి.పిల్లర్లకే పంచాయతీ భవనాలు పరిమి తమైనవి.

5 గ్రామాలల్లో అర్థాంతంగా నిలిచిపోయాయి : అగ్రహారం పొట్లపల్లి సర్పంచ్ సాయమ్మ

నిధులు సరిపోకపోవడంతో భవనం మించిపోయిందని కాంట్రాక్టర్ రామ్‌రెడ్డి విధులు సరిపోవని నిలిపివేసినట్లు ఆమె తెలిపారు .ఇదే తంతు దాదాపు 5 గ్రామాలలో అర్థాంతంగా నిలిచిపోయాయని తెలిపారు.



రవాణా రంగంపై చిన్నచూపు

- రవాణా రంగ సంక్షేమం కరువు
- ఏండ్లు గడుస్తున్నా సంక్షేమ బోర్డు లేదు
- సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి
- నాగర్ కర్నూల్ ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ జిల్లా కార్యదర్శి పాదిల రామయ్య



దేశంలోనే అతిపెద్ద కార్మిక రంగం పనిచేసే రవాణా రంగంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నచూపు చూస్తున్నాయి. అసంఘటితంగా ఉన్న కార్మిక రంగానికి ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదు. ఉపాధి భరోసా లేకుండా ఉండడం వల్ల వీరి కుటుంబాలు చితికి పోతున్నాయి. వీరి కోసం ఒక ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి వీరి కుటుంబాలను ఆదుకోవాలని కార్మిక నాయకులు కోరుతున్నారు. రవాణా రంగ కార్మిక రంగ సంక్షేమ పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న జీపు జాత నాగర్ కర్నూల్ జిల్లాలోకి వస్తున్న సందర్భంగా ప్రత్యేక కథనం.

నవ తెలంగాణ-
మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రవాణా రంగ కార్మికుల సంక్షేమ పరిరక్షణకై రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న జీపు జాతాను జయప్రదం చేయాలని రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డు కార్ల అడ్డ దగ్గర బస్టాండ్ లోని ఆటో కార్మికుల కోసం ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రవాణా రంగంపై ఆధారపడి జీవిస్తున్న 25 లక్షల మంది కార్మికుల పరిరక్షణకై సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అనేక ఉద్యమాలు జరిగాయ. జనవరి 3న ఖమ్మంలో ప్రారంభమై జనవరి 11న సంగారెడ్డిలో యాత్ర కొనసాగుతున్నాయి.రవాణా రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలిపారు.ఆర్టీసీని పరిరక్షించాలి. మోటార్ వాహన చట్టం 2019ని సవరణలు చేయాలి.కేరళ రాష్ట్రంలోనిలిసవారిలియాప్ తరహా యాపు ను దేశవ్యాప్తంగా తీసుకురావాలని కార్మికులు కోరారు.పెట్రోల్. డీజిల్. గ్యాస్ ధరలు తగ్గించాలి. పెంచిన ఓవర్ లోడ్ పెనాల్టీలు తగ్గించాలి. హైవేల పై ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్ల ఎత్తును తగ్గించాలి, కార్మికులు కోరిన చోట అడ్డాలు, పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలి. ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షల రూపాయలు ఇవ్వాలి. అర్హులైన వారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కల్పించాలనీ వీరు కోరుతున్నారు. ఆర్టీసీ ఆటో జీపులు కార్లు లారీలు ప్రభుత్వ పరిధిలో పనిచేస్తున్న వేలాది మంది డ్రైవర్లు ఉన్నారు. వీరంతా అసంఘటిత కార్మికులుగా ఉండడం చేత ప్రభుత్వం వేర్ని ఏమాత్రం పట్టించుకోవడం లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి అసంకటి తరంగా రవాణా కార్మికుల కోసం ఒక ప్రత్యేక చట్టంతోపాటు బోర్డును ఏర్పాటు చేసి వీరికి సంక్షేమ పథకాలు అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని పలు పార్టీలు కార్మిక సంఘాలు కోరుతున్నాయి



జీపు జాతాను జయప్రదం చేయండి

నాగర్ కర్నూల్ జిల్లాకు నేడు మధ్యాహ్నం రెండు గంటలకు రావడం జరుగుతోంది కాబట్టి జిల్లా కేంద్రంలో ర్యాలీ అనంతరం సభ ఉంటుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తెలంగాణ మోటార్ ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్స్ యూనియన్ నాయకులు సయ్యద్ కుమార్ ఆనంద్ గాడు రాజేందర్ రెడ్డి నరేందర్ గౌడ్ రాము రక్లోద్దీన్ రాజు నరేష్ ఆనంద్ చోటు జాంగిర్ హమీద్ రవి రాజేందర్ సత్తి హలీం తదితరులు పాల్గొన్నారు.

పాదిలి రామయ్య జిల్లా కార్యదర్శి

చైతన్యం జ్ఞానం వెలుగు ప్రదాత నవ తెలంగాణ

- ఉద్యమాలకు దిక్సూచి
- ప్రముఖ ప్రజాకవి ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

చైతన్యం జ్ఞానం వెలుగు ప్రదాత నవ తెలంగాణ ఉద్యమాలకు దిక్సూచిగా నాటి ప్రజాశక్తి నుండి నేటి నవ తెలంగాణ దాకా ప్రజల పక్షం ఉంటూ సమస్యల పరిష్కారం కోసం అనేక ఉత్తమ కథనాలు అందిస్తున్న నవతెలంగాణకు ఉద్యమ అభినందనలు అంటూ ప్రముఖ ప్రజాకవి ఎమ్మెల్సీ గొరటి వెంకన్న అన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని తన సొంత నివాసంలో నవతెలంగాణ 2023 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విజయవాడ కేంద్రంగా ఉద్యమకారుడు మేధావులు మోటూరు హనుమంతరావు బొమ్మ రెడ్డి తెలకపల్లి రవి సారథ్యంలో ప్రజాశక్తి వెలువడేదని తెలిపారు. దాని వారసత్వాన్ని పునికి పుచ్చుకొని నేడు నవతెలంగాణ పత్రిక రావడం ఆనందదాయకమన్నారు.నవతెలంగాణ పత్రికలో తెలకపల్లి రవి, వినయ కుమార్, సుధా భాస్కర్, వీరయ్య సేవలు మరువలేమన్నారు.సత్యం చెప్పడానికి వాస్తవాలను వెలుగులోకి తేవడానికి ధైర్యం ఉండాలన్నారు. తెలంగాణ కంటే ముందు తెలంగాణ తర్వాత అనేక విషయాలలో వాస్తవాలను ప్రజల ముందు ఉంచిన పత్రిక నవ తెలంగాణనని కొనియాడారు. నాటి తెలంగాణ సాయుధ పోరు మొదలుకొని 2014లో జరిగిన తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం దాకా పత్రికల్లో అనేక ఉత్తమ కథనాలు వచ్చాయన్నారు.పత్రికలు వాస్తవాల ప్రతిపాదికన పని చేయాలని కోరారు. మోటూరు హనుమంతరావు రాసిన వ్యాసాలు నాకు ఇప్పటికీ ప్రేరణ ఇస్తాయన్నారు. నేడు ఉమ్మడి జిల్లాలో ఎనిమిది లక్షలకు పైగా సాగునీరు అందుతుందని ఆయన గుర్తు చేశారు. కులవృత్తులతో ఉపాధి పొందుతున్న గ్రామీణ ప్రాంత ప్రజల కోసం గొర్రె కాపరులకు గొర్రెలు చేపల వత్తిదారులకు చేయూత గీత వత్తి కారులకు నాయి బ్రాహ్మణ దోపి కార్మికులకు సైతం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కేసీఆర్‌ది అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రెసిడెన్షియల్ పాఠశాలలు తెచ్చిన చరిత్ర కేసీఆర్‌ది అన్నారు. పాలకులైన నాయకులైన మనం బతకాలి ఇతరులను బతకనివ్వాలి అన్న విధానం పై పని చేస్తే దేశం సుభిక్షంగా మారుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నడిగడ్డ గ్రామ సర్పంచ్ ఈశ్వరయ్య, బాలస్వామి, భాస్కర్, ఉమ్మడి జిల్లా నవ తెలంగాణ ప్రతినిధి పరిపూర్ణం తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఇద్దరేవెల్లిలో బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-బాలానగర్

బాలానగర్ మండల పరిధిలోని పెద్దరేవెల్లి గ్రామంలో నేటి నుండి ఈ నెల 8 వరకు తిరుమలనాథ బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ చైర్మన్ సాద్ వెంకట్ రెడ్డి తెలిపారు. గుట్టపైన కళ్యాణ్ జాతర బండ్లు పలు కార్యక్రమాలు ఉంటాయన్నారు. పరిసర ప్రాంతాల ప్రజలు బ్రహ్మోత్సవాల్లో పాల్గొనా ల్సిందిగా ఆలయ కమిటీ చైర్మన్ కోరారు.

టీఎస్ యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ- మహమ్మదాబాద్

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) 2023 నూతన క్యాలెండర్‌ను తహసీల్దార్ ఆంజనేయులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ మహమ్మదాబాద్ మండల అధ్యక్షులు ఎస్.వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి టీఎస్ యుటిఎఫ్ సాయన్న, జిల్లా కార్యదర్శి.తిరుపతమ్మ, కార్యవర్గ సభ్యులు గౌరమ్మ.శివకుమార్, సురేష్, శంకర్, నాగరాణి, వేణుగోపాల్ వర్మ దస్తయ్య, కుర్మయ్య, మహాలక్ష్మి, కరుణాకర్ రెడ్డి, మంజుల, వరలక్ష్మి, ప్రభురాథోడ్, హుస్సేన్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

సిలిండర్ పేలి పలువురికి గాయాలు

నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని కొనగట్టుపల్లి గ్రామంలో బుధవారం సిలిండర్ పేలి పలువురికి గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం కట్టెల పొయ్యి పై వంట చేయుటకు పోయి వెలిగించినారు. అంతకుముందే సిలిండర్ ఆన్ఆఫ్ బటన్ సరి చూసుకోక గ్యాస్ లీక్ అవుతున్న దాన్ని గుర్తించలేదన్నారు. కట్టెల పొయ్యి వెలిగించగా గ్యాస్ అంటుకోపోయింది. దీంతో జాము అనంతమ్మ శ్రీనివాసులు అమృతమ్మలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి వెంటనే మంటలను ఆరిపారు. గాయపడిన వారిని వ్యక్తులను మహబూబ్‌నగర్ ప్రభుత్వస్పత్రికి నిమిత్తం తరలించారు. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు

వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేద్దాం..

నవతెలంగాణ- బాలానగర్

రాబోయే రోజుల్లో జడ్చర్ల ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి సహాయ సహకారాలతో ఉమ్మడి బాలానగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేద్దామని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నేనావత్ రజనీ జగన్ నాయక్ సూచించారు. బుధవారం ఉమ్మడి బాలానగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో సాధారణ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్‌పర్సన్ రజిని జగన్ నాయక్ పాల్గొని మాట్లాడారు. మార్కెట్ కమిటీ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, రైతులు, ప్రతి ఒక్కరు కలిసి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఇందులో ముఖ్యంగా మార్కెట్ ఆదాయం పెంచడంతోపాటు గత మాసముల యొక్క ఆదాయ వ్యయములు పరిశీలించి ఆమోదించామన్నారు.మార్కెట్ కమిటి బాలనగర్ డిసెంబర్ 2022 మాసం వరకు ఖజానరూ.26,80,647 నిల్వ ఉందని వెల్లడించారు. అనంతరం నూతన పాలక వర్గం పరిచయం సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మనోహర్ రెడ్డి, కిష్టారం మల్లేష్ గౌడ్, అల్లే తిరుపతి, గోకుల్ నర్సింలు, బోయ శ్రీశైలం, గొల్ల నర్సింలు, రాములు నాయక్, మోహన్ రెడ్డి, కృష్ణయ్య గౌడ్, శ్రీనివాస్, శంకర్ నాయక్, సభావాట్ కిషన్, పెద్దయపల్లి సర్పంచ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు. .



మహబూబ్ నగర్‌ను నందనవనంగా తీర్చిదిద్దుతాం : మంత్రి శ్రీనివాస్ గౌడ్



నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ పట్టణంలోని షాషాబ్ గుట్ట, బికె రెడ్డి కాలనీ,రామయ్య బౌలి, వీరన్నపేట్,టిడిగుట్ట,తదితర అన్ని ప్రాంతాలను సుందరంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర ఎక్సైజ్ ,క్రీడలు ,సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం ఆయన షాషాబ్ గుట్ట నుండి మర్లు, బైపాస్ రోడ్ వరకు కలిపే 10 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు .అంతేకాక పక్కనే నిర్మాణంలో ఉన్న మినీ ట్యాంక్ బండ్‌లో నక్లెస్ రోడ్డు పనులను తనిఖీ చేశారు.వార్డు లో పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ ఒకప్పుడు పెద్ద చెరువు దోమలు,దుర్గంధం, తో కూడుకొని ఉండేదని, అలాంటిది కోట్ల రూపాయలను వెచ్చించి మినీ ట్యాంక్ బండ్ ను అత్యంత సుందరంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. , నక్లెస్ రోడ్, సస్పెన్షన్ బ్రిడ్జ్, శిల్పారామం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. పట్టణ ప్రజల నడక కోసం వాకింగ్ ట్రాక్ వంటివి ఏర్పాటు చేశామని, రామయ్యబౌలి,చుట్టూ పక్కల తదితర ప్రాంతాల ప్రజలు ప్రతిరోజు ఉదయమే మినీ ట్యాంక్ బండ్ పై వాకింగ్ వెళ్లేందుకు పెద్ద పార్కు, పిల్లలకు ఆటస్థలం వంటివి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని మహబూబ్ నగర్ ఫ్యూచర్ ప్లాన్ లేఔట్ ప్రకారం పట్టణాన్ని తీర్చిదిద్దుతున్నామని, అంతేకాక మహబూబ్ నగర్ లోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసే విధంగా మాస్టర్ ప్లాన్ ద్వారా చర్యలు తీసుకుంటున్నామని ,త్వరలోనే పట్టణంలోని మున్సిపల్ కౌన్సిలర్లందరు వారి వార్డులలో పర్యటించి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తారని ఆయన వెల్లడించారు. పట్టణంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసి మహబూబ్ నగర్ ను నందనవనంగా తీర్చిదిద్దుతామన్నారు.అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తామని, పట్టణ అభివృద్ధి కోసం ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి నిధులు విడుదల చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ అవసరం అయితే మరిన్ని నిధులు తీసుకువస్తామని వెల్లడించారు. మంత్రి వెంట మున్సిపల్ చైర్మన్ కే.సీ నరసింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, మున్సిపల్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యం, వార్డు కౌన్సిలర్, షఫీ,రామ్ లక్ష్మణ్, తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

9, 10 తేదీల్లో రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాలు : మంత్రి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఈనెల 9 10 తేదీలలో జిల్లా కేంద్రంలో రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఎక్సైజ్ ,క్రీడలు, సాంస్కృతిక ,పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లా క్రీడలు, యువజన సర్వీసుల శాఖ ఆధ్వర్యంలో బుధవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్లో నిర్వహించిన జిల్లా స్థాయి యువజన ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువత చదువు పైన దృష్టి పెట్టాలని, చదువుతోపాటు,అలాగే క్రీడలపై కూడా దృష్టి సారించాలన్నారు. తల్లిదండ్రులు, అధికారులు యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాలని పిలుపునిచ్చారు. .ప్రస్తుత సినిమాలలో ఎలాంటి అర్థం ఉండటం లేదని, అలాంటివన్నీటిని యువత చూడడం వల్ల చెడు మార్గంలో వెళ్ళడానికి అవకాశం ఉందని, అలా కాకుండా మన ప్రాచీన సాంస్కృతి, సాంప్రదాయాలపై దృష్టి నిలపాలని, పూర్వకాలంలో పాటకు, ఆటకు గొప్ప అర్థం ఉండేవని అన్నారు . యువతలో ఉన్న ప్రతిభను వెలికితీయడంతో పాటు, కలలను ప్రోత్సహించడంలో భాగంగా ఈ నెల 9, 10 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో రాష్ట్రస్థాయి యువజన ఉత్సవాలను నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ ఉత్సవాలకు సుమారు 1500 మంది కళాకారులు 33 జిల్లాల నుండి పాల్గొంటారని, రెండు రోజులపాటు నిర్వహించే కార్యక్రమానికి జిల్లా ఆదిత్యమీస్తున్నందున అధికారులు విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు, స్థానిక ప్రజాప్రతినిదులు కూడా సహకారం అందించాలని మంత్రి పిలుపునిచ్చారు. ఉత్సవాల పూర్తి బాధ్యత తీసుకొని అధికారుల సహకారంతో విజయవంతం చేయాలని ఆయన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ కు తెలిపారు. అనంతరం మంత్రి కళాకారులను జ్ఞాపకాలతో అభినందించారు .జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ కేసీ నరసింహులు, కౌన్సిలర్లు రామ్ లక్ష్మణ్, గోవిందు, నరేందర్, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



పౌష్టికాహారం పిల్లలకు సక్రమంగా అందించాలి

- జెడ్పీటీసీ విజయనిర్మల రమణారెడ్డి



నవతెలంగాణ - హన్వాడ

తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం సక్రమంగా అందించాలని జెడ్పీటీసీ విజయనిర్మల రమణారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కిష్టం పల్లి గేట్ తండాలో అంగన్వాడి లో చదువుతున్న పిల్లలకు పౌష్టికాహారం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీలో చదువుతున్న పిల్లలకు ఆరోగ్యవంతమైన పౌష్టికాహారం అందిస్తుందన్నారు. అలాగే బాలింతలకు గర్భిణీలకు నాణ్యమైన గుడ్లు, పాలు ఇతర పౌష్టికాహారం అందిస్తుందన్నారు. పేదలు సరైన ఆహారం తీసుకోకపోవడం వల్ల పుట్టబోయే పిల్లలకు సరైన ఆహారం అందక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర రావు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ గీత ,సర్పంచ్ లక్ష్మీ ,నగేష్, అంగన్వాడీ ఆయాలు పాల్గొన్నారు.

టీఎస్ యూటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి మరియు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి ఉపాధ్యాయులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకట్రావు కోరారు. బుధవారం నాడు తన క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) 2023 సంవత్సర కాలమానిల (క్యాలెండర్ల)ను కలెక్టర్ తన చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన, గుణాత్మక విద్యను అందించాలని, తొలిమెట్టు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, మన ఊరు మనబడి కార్యక్రమాన్ని విజయవంతం చేసి మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం చేస్తున్న కృషిని ముందుకు తీసుకువెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్ వెంకటేష్ ప్రధాన కార్యదర్శి కె రవికుమార్, జిల్లా కోశాధికారి వీ భాస్కర్ జిల్లా కార్యదర్శి అజయ్ సుదర్శన్, హేమంత్ కుమార్ వివిధ మండలాల నాయకులు జయంతి, శంకరయ్య రాధ ,శంకర్ నాయక్, కథలయ్య, చంద్రయ్య, ఎం రాములు, రవీంద్రప్ప, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ప్రజల పక్షాన 'నవతెలంగాణ '



వెల్దండ : మహబూబ్‌నగర్ జిల్లా నవ తెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్ బుధవారం ఆమనగల్ లో ఐక్యత ఫౌండేషన్ అధినేత సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేతుల మీదుగా నవ తెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజలు, కర్షకుల,కార్మికుల గురించి నిజనిజాలు రాసే పత్రిక నవతెలంగాణ పత్రిక అన్నారు. ఈకార్యక్రమంలో వరప్రసాద్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,కొండల్,శ్రీపతి, వెంకట్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

6న స్కీంవర్కర్ల ధర్నా

మహబూబ్ నగర్ : కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని 76 రకాలప్రభుత్వ స్కీములను కుదించాలని, ప్రవేశికరించాలని, స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పాలని కేంద్ర బీజేపీ ప్రభుత్వం చేస్తున్న ఎత్తుగడలకు నిరసనగా దేశవ్యాప్తంగా జనవరి 6న ఎంపీల ఇండ్ల ముందు తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పుష్పలత, ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నారాయణ గౌడ్, ఆశ యూనియన్ నాయకులు అనురాధ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం స్కీములకు మంగళం పాడాలని క్రమంగా ఎత్తివేయాలని ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేశారు. 6న తేదీ జరిగే ధర్నాలకు స్కీములలో పనిచేస్తున్న ఉపాధి కూలీలు, అంగన్వాడీ టీచర్లు ఆయాలు ,ఆశ వర్కర్లు స్వచ్ఛ కార్మికులు, సాక్షరభారతిలో పనిచేస్తున్న సిబ్బంది ,మధ్యాహ్న భోజన కార్మికులు తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు

జడ్చర్ల టౌన్ : జనవరి 6న దేశవ్యాప్త నిరసనలు జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య అన్నారు.కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎన్ని సంవత్సరాలౌతున్నా ఈ కాలంలో స్కీం వర్కర్ల సమస్యలను పరిష్కారం చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఒకవైపు ఆకాశానంటు తున్న నిత్యవసర వస్తువుల ధరలు మరో వైపు చాలీచాలని వేతనాలతో జీవనం గడుపుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ,కూడా తన పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నది స్కీముల పట్ల నిర్లక్ష్యం విడాలని స్కీమ్లు ప్రైవేటి కరణ, స్కీం వర్కర్ సమస్యలు, పరిష్కరించాలని కోరారు. కనీస వేతనం 26,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారిని ఉద్యోగుల గుర్తించాలని, ఈఎస్ఐ,పిఎఫ్, ఇన్సూరెన్స్ సౌకర్యాలు ,కల్పించాలని కోరుతూ జనవరి 6,న జడ్చర్ల తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వ హించనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి జడ్చర్ల మండలంలో ఉన్న స్కీం వర్కర్లు ,ఆశ, అంగన్వాడి, మిడ్ డే మీల్స్, మొత్తం 72 స్కీముల పాల్గొని విజయవంతం చేయాలని తెలుగు సత్తయ్య పిలుపునిచ్చారు.

కుంటుపడుతున్న విద్యావ్యవస్థ ?



నవతెలంగాణ -బాలానగర్

బాలానగర్ ఉమ్మడి మండలంలో 31 గ్రామపంచాయతీలు 116 గిరిజన తండాలు ఉన్నాయి మండలాలు విడిపోగా బాలానగర్ మండలంలో 37 గ్రామపంచాయతీలు 24 గిరిజన తండాలు ఉన్నాయి .రాజాపూర్ మండల కేంద్రంలో 24 గ్రామపంచాయతీలు 16 గిరిజన తండాలు ఉన్నాయి అయితే ఈ రెండు మండలాలు జాతీయ రహదారిపై ఉండటంతో ఉపాధ్యాయులు మహబూబ్‌నగర్ జడ్చర్ల .షాద్‌నగర్‌లో ఉంటూ పల్లె ప్రాంతాలకు విధులు నిర్వహిస్తుంటారు. బుధవారం రాజాపూర్ మండల పరిధిలోని బిబి నగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు షాద్‌నగర్ నుండి వచ్చి విధులు నిర్వహిస్తుంటారు .బుధవారం ఫీవర్ రావటంతో గైరాజరయింది. అటెండెన్స్ రిజిస్టర్ లో ముగ్గురే విద్యార్థులు ఒక టీచర్ ఒక ఆయా నడుస్తుంది. ప్రశ్నించగా ఈరోజు ఫీవర్ రావటంతో విధులకు రాలేకపోయాను లీవ్ లెటర్ పంపినట్లు సమాచారం ఇచ్చారు. అయితే ముగ్గురు విద్యార్థులకు ఒక టీచర్ మారుమూల ప్రాంతానికి వెళ్లి విధులు ఎలా నిర్వహిస్తున్నారు. ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారు తెలియని పరిస్థిత స్థానికులు తెలిపారు కొంతమంది విద్యార్థులు పై చదువుల కోసం రాజాపూర్, జడ్చర్ల పట్టణాలకు వెళ్లి విద్యాబోధనలు చెప్పించుకుంటున్నట్లు తెలిసింది.



ఈవీఎం గోదామును కలెక్టర్ తనిఖీ

నవతెలంగాణ- వనపర్తి

ప్రతినెలా నిర్వహించే సాధారణ తనిఖీలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా వనపర్తి తహసిల్దార్ కార్యాలయం ఆవరణలోని ఈ.వి.ఎం. గోదామును ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈవీఎం. గోదాము వద్ద కట్టుదిట్టమైన భద్రత కొనసాగించాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ. పద్మావతి, ఎలక్షన్ సూపరింటెండెంట్ రమేష్ రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మంత్రికి విశ్వబ్రాహ్మణ సంఘం కృతజ్ఞతలు

వనపర్తి : తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి వనపర్తి జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపింది. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం అధ్యక్షుడు ముమ్మడి పరమేశ్వర చారి మాట్లాడుతూ తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విగ్రహాన్ని రాజపేట శివారులో ని రాక్ గార్డెన్ లో ఏర్పాటు చేస్తామని చెప్పడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. మంత్రి నిరంజన్ రెడ్డికి విశ్వబ్రాహ్మణ విశ్వకర్మఐక్య సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోండి

- అవినీతి అక్రమాలపై కలెక్టరుకు సీపీఐ(ఎం) వినతి

నవ తెలంగాణ- వనపర్తి

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ శ్రీను అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష కు బుధవారం వినతి పత్రం అందజేశారు. 2021 డిసెంబర్లో కళాశాలకు సంబంధించి అన్ని విభాగాలలో అసైన్మెంట్ పేపర్లో ఇంటర్నల్ ఎగ్జామ్ పేపర్లు రికార్డు పుస్తకాలు ఎగ్జామ్ రికార్డులు న్యూస్ పేపర్లు మొత్తం విక్రయించారని తెలిపారు. , విక్రయించగా వచ్చిన 25 వేల రూపాయలను బ్యాంక్ అకౌంట్లో జమ చేయలేదని పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ స్టడీ సెంటర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగుతుందని, ఆ సెంటర్ కోఆర్డినేటర్గా పనిచేసిన డాక్టర్ ఏ చందోజీ రావు 2021 అక్టోబర్లో జీడీసీ మహేశ్వరం హైదరాబాదుకు ఓడిపై వెళ్లారన్నారు. అప్పటినుంచి ఇంచార్జి కోఆర్డినేటర్ గా వ్యవహరించిన ఎస్ శ్రీను నిబంధనలకు విరుద్ధంగా చందోజీ రావు సంతకాలు చేశారన్నారు. 2022 ఆగస్టులో గెస్ట్ ఫ్యాకల్టీ రిక్రూట్మెంట్లో పీ హెచ్ డి ఉన్న వ్యక్తికి పోస్టు ఇవ్వకుండా నిబంధనలకు విరుద్ధంగా తన భార్యకు కేటాయింపు చేశారని పేర్కొన్నారు. 2021 డిసెంబర్, 2022 జనవరి నెలల్లో పనిచేసిన గెస్ట్ ఫ్యాకల్టీలకు సగం జీతాలు మాత్రమే చెల్లించాలని ఆరోపించారు. 2022 ఆగస్టు 17న అడ్మిషన్ కి వచ్చిన ఒక విద్యార్థిని దూషించి చేయి చేసుకున్నాడన్నారు. అప్పట్లో వనపర్తి టౌన్ పోలీస్ స్టేషన్ లో ఆ విద్యార్థి ఫిర్యాదు చేశాడన్నారు. ఘటనకు సంబంధించి ప్రిన్సిపాల్ ఛాంబర్ లోని సీసీటీవీ ఫుటేజీని సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం అడిగిన ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. ప్రిన్సిపల్ ఎన్సిసి ఆఫీసర్గా ఉన్నందువల్ల తన అధికారాన్ని పలుకుబడిని ఉపయోగించి పోలీస్ స్టేషన్లో కేసు లేకుండా చేసుకున్నా డన్నారు. ఇన్ని ఆరోపణలు అధికార దుర్వినియోగములకు పాల్పడిన శ్రీనుపై ప్రతి అంశాన్ని పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను అభ్యర్థిస్తూ వినతిపత్రం అందజేశారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్, జిల్లా నాయకులు ఎం పరమేశ్వర ఆచారి ఉన్నారు.

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి



వనపర్తి : అంధులో లిపి సృష్టికర్త లూయిస్ బ్రెయిలీ 124వ జయంతి వేడుకలను వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథు లుగా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ అలివేలమ్మ, ప్రభుత్వ బాలుర పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి పాల్గొని ప్రసంగి ంచారు. లూయిస్ బ్రెయిలీ అందులకోసం ప్రత్యేకంగా లిపిని కని పెట్టాడన్నారు.ప్రత్యేక లిపి ద్వారా అందులో చదువుకొని అన్ని రంగా ల్లోనూ నేడు రాణించగలుగు తున్నారని గుర్తుచేశారు. అంధులైన నేడు ఎంతోమంది విద్యావంతులు ఇతరులకు ఆదర్శంగా ఎదుగుతున్నారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆంధ్ర బ్యాంకు అసిస్టెంట్ మేనేజర్ మద్దిలేటి, డిఆర్డిఎ ఏపీవో ప్రభాకర్, వికలాంగుల సంఘం నాయకులు మోహన్, ప్రభు స్వామి, శేఖర్, ప్రభాకర్‌శెట్టి, హరీష్ రెడ్డి,జిల్లా బాలల సంరక్షణ అధికారి రాంబాబు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తు గడువు పొడగింపు

నవ తెలంగాణ- వనపర్తి

తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల ఉద్యోగ నైపుణ్య అభివృద్ధి శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో బిసి స్టడీ సర్కిల్, జోగుళాంబ గద్వాలలో ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ దేహధారుడ్య పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు మెయిన్స్ పరీక్ష కోసం ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు జోగుళాంబ గద్వాల బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ టి. ప్రవీణ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన జోగుళాంబ గద్వాల, వనపర్తి జిల్లాలకు చెందిన ఎస్.ఐ, పోలీస్ కానిస్టేబుల్ దేహధారుడ్య పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు ఈ ఉచిత శిక్షణ కోసం తమ స్టడీ సర్టిఫికేట్లు (యస్.యస్.సి, ఇంటర్, డిగ్రీ,), ఈవెంట్స్ క్వాలిఫైడ్ సర్టిఫికేట్, లేటెస్ట్ క్యాస్ట్, ఇన్ కమ్, ఆధార్ కార్డ్, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో నేరుగా బీసీ స్టడీ సర్కిల్ గద్వాల కార్యాలయంలో ఈనెల ఏడవ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. 75శాతం హాజరు శాతం ఉన్న విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరీయల్ ,ప్రతి నెల రూ. 1000/- స్టయిఫండ్ 3 నెలలకు వరకు అందజేస్తారని పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు 08546-293022, 99085 60268 లేదా టి.టి.యన్ బిల్డింగ్, పాత యల్. ఐ.సి ఆఫీసు, మొదటి రైల్వే గేట్ దగ్గరనున్న బి.సి స్టడీ సర్కిల్ కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

బెల్ట్ షాపులను రద్దు చేయాలి :బీఎస్పీ

నవతెలంగాణ చిన్నంబావి

కల్తీ కల్లు బెల్ట్ షాపులను వెంటనే రద్దు చేయాలని బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు దేవని రాజు అన్నారు. మండలం కేంద్రంలో బుధవారం బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు దేవని రాజు ఆధ్వర్యంలో నిరసన చేశారు.అనంతరం తహసీల్దార్ ఝాన్సీరామ్ నాయక్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో కల్తీ మద్యం తాగి నల్లవెల్లి వాసి ఉషన్న, బతికే నరసింహ మరొకరు మొత్తం ముగ్గురు వ్యక్తులు మరణించడం గుర్తుచేశారు. వీరి మరణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహిస్తూ మరణించిన ప్రతి కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ చేశారు. అదేవిధంగా వెంటనే కల్తీ కల్లు బెల్ట్ షాపులను వెంటనే రద్దు చేయాలని, లేనియెడల బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా ఎమ్మార్వో,ఆర్‌డివోఆఫీస్ లను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు బాలు మండల కార్యదర్శి కృష్ణ, బక్కి రమేష్ ,ఎం కృష్ణ, తగరం బాలకృష్ణ, ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

'అర్హత ఉన్నా ఉచిత బియ్యం లబ్ధి సున్నా'

వనపర్తి : కొత్త రేషన్ కార్డుల జారీ తీవ్ర జాప్యం వల్ల, అర్హులైన పేదలు ఉచిత బియ్యం పొందలేక నష్టపోనున్నారని, వెంటనే జారీ చేయాలని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి. కళావతమ్మ డిమాండ్ చేశారు. జిల్లాలో రేషన్ కార్డుల మార్పు చేర్పులకు సంబంధించి 12వేల దరఖాస్తులు ఏండ్లు పెండింగ్ ఉన్నట్లు సమాచారం ఉందన్నారు.పరిశీలించి కొత్త కార్డులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు.ఈ ఏడాది డిసెంబర్ వరకు పేదలకు వ్యక్తికి ఐదు కిలోల ఉచిత బియ్యం ఇస్తామని కేంద్రం ప్రకటించగా, రాష్ట్రం అంగీకరించిందన్నారు. కార్డు లేకుండా ఉచిత బియ్యం పొందలేరన్నారు. కొత్త పింఛన్లు రేషన్ కార్డులు ఇస్తామని పలుమార్లు మంత్రులు ప్రకటించారని తెలిపారు.పింఛన్లు మాత్రం ఇచ్చి కార్డులు ఇవ్వలేదని తప్పు పట్టారు. పేదలు వాటికోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్నారన్నారు. ప్రతి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలకు ఆహార భద్రతా కార్డును అడుగుతున్నారని, కార్డులు లేక నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇంకా అర్హులు దరఖాస్తులకు సిద్ధంగా ఉన్నా స్వీకరించడం లేదని, అనుమతించాలని డిమాండ్ చేశారు.

ఆర్టీసీ సంఘర్షణ యాత్రను జయప్రదం చేయండి : సీఐటీయూ

ఆత్మకూర్ : రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ,ఆర్టీసీని పరిరక్షించాలని పలు డిమాండ్లతో ఆర్టీసీ సంఘర్షణ యాత్ర కొనసాగుతుందని ఈ యాత్రను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి శ్రీహరి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 3 నుండి 11 వరకు జయప్రదం చేయాలని కరపత్రాన్ని విడుదల చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 20 లక్షల మందికి పైగా కార్మికులు రవాణా రంగంలో పనిచేస్తున్నారు. ఉన్నత చదువులు చదువుకున్న ఉద్యోగాలు దొరకని పరిస్థితులు ఈ రంగంలో ఉపాధి పద్ధతి జీవనం కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పెంచిన పెనాల్టీలను తగ్గించాలని తదితర సమస్య లు పరిష్కారం డిమాండ్ చేస్తూ రవాణా రంగా కార్మికుల సంఘర్ష యాత్ర జరపాలని తెలంగాణ పబ్లిక్ మరియు ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. ఈ జీపు యాత్ర 2023 జనవరి 3న ఖమ్మంలో ప్రారంభమై జనవరి 11న సంగారెడ్డిలో ముగుస్తుందన్నారు. యాత్ర జిల్లా హెడ్ క్వార్టర్స్ చేరుకునే దారిలో ఉన్న మున్సిపల్ పట్టణాల్లో ఆర్టీసీ బస్టాండ్ ల వద్ద సభలు జరుగుతాయన్నారు. ఈ సభల్లో రవాణా రంగా కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మహేందర్, బాలరాజు, శ్రీహరి, పరమేష్ నాగన్న ,డ్రైవర్ నాయకులు చిరంజీవి, టీఆంజి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇరుముడి మహోత్సవం



నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న అయ్యప్ప స్వామి దేవాలయం నందు ఇరుముడి మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .ప్రతి సంవత్సరం మాదిరే గత కొన్ని సంవత్సరాల నుండి ఇరుముడి కార్యక్రమం నిర్వహిస్తున్న ప్రస్తుత మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు ఇరుముడి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ మాట్లాడుతూ.. అయ్యప్ప భక్తులు శబరి వెళ్లేవారు తగు జాగ్రత్తలు క్షేమంగా వెళ్లి రావాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు బంగారు శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కోటేశ్వర్ ,సహకార సంఘ అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి లక్ష్మీకాంత్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి ,మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, అయ్యప్ప భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత



నవ తెలంగాణ- కొత్తకోట

కొత్తకోట మండల కేంద్రంలో 108 అడుగుల అయ్యప్ప విగ్రహ ఏర్పాటుకు విరాళాలు సేకరించారు. దాదాపు పది కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించటలపెట్టిన శ్రీ అయ్యప్ప ఆలయానికి కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామానికి చెందిన దారమోని సుప్రజ రామరాజు దంపతులు తమవంతుగా 51వెయ్యి రూపాయల విరాళాన్ని వారి కుటుంభ సభ్యులు సత్యనారాయణ , రాములు , బాలరాజు , నాగరాజు లతో కలసి ఆలయ కమిటీ సభ్యులు పొగాకు అనీల్ కుమార్ , విశ్వనాథం గంగాధర్ కు అందజేశారు.ఈ సందర్భంగా రామరాజు కుటుంభ సభ్యులకు ఆలయ నిర్మాణ కమిటీ తరపున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు శ్రీనివాసులు,లక్ష్మీ నారాయణయాదవ్,రాజశేఖర్, రాజుచారీ,జింక తిరుపతయ్య , నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన రేచింతల గ్రామస్తులు.,

నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు మండల పరిధిలోని రేచింతల గ్రామస్తులు స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని మక్తల్ పట్టణంలో తన నివాసం నందు బుధవారం కలిసినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరులో వారు విలేకరులతో మాట్లాడుతూ.. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి చర్చించామన్నారు. అదేవిధంగా రేచింతల నుండి పెబ్బేరు వెళ్లే రహదారి నిమిత్తం వాగుపై గల తాత్కాలిక వంతెన నిర్మాణం అభివృద్ధికి సహయసాకారం అందించాలని కోరినట్లు వారి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ అలివేలు బిసన్న, గ్రామ సర్పంచ్‌సరోజ రాఘవేందర్, బీఆర్ఎస్ గ్రామఅధ్యక్షులు వెంకటన్న ,గ్రామపెద్దలు పుల్లారెడ్డి ,లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

'క్రీడలు మానసిక ఉల్లానిస్తాయి'

నవ తెలంగాణ- కొత్తకోట

క్రీడలు మానసిక ఉల్లాసా నిస్తాయని సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం కొత్తకోటలో ఏబీవీపీ ఆధ్వర్యంలో చేపట్టిన క్రికెట్ పోటీలను ఎస్సై నాగశేఖర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతిని పురస్కరిం చుకుని క్రీడా పోటిలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. యువకులు ఆటలు జీవితంలో ఒక భాగమే అని అన్నారు. దీనిని ఎవరు సీరియస్ గా తీసుకోకూడదని గెలుపు ఓటములు తప్పవని అన్నారు.యువకులు స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఆటలో కాకుండా చదువుల్లో రాణించాలని పిలుపునిచ్చారు. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ని శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

'గర్భిణీలు ఆరోగ్య సూచనలు పాటించాలి'



నవతెలంగాణ- శ్రీరంగాపూర్

అంగన్వాడి త్రీ హెచ్ఎస్ఎన్ డి ప్రోగ్రాం మండల కేంద్రంలోని అంగన్వాడీ 3 సెంటర్లు అంగన్వాడీ టీచర్ మంజుల రాణి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈప్రోగ్రాంలో గ్రామ సర్పంచి వినీల రాణి, ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిని లక్ష్మమ్మ, ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రెడ్డి, మహిళా సమైక్య లీడర్ విజయ లక్ష్మి, వార్డ్ మెంబర్స్ సుజాత గర్భిణీలు బాలింతలు ప్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రులు అంగన్వాడీ టీచర్ మంజులరాణి ఆయా నాగమ్మ మాట్లాడుతూ ప్రాజెక్టు అధికారిని మాట్లాడుతూ గర్భిణీలకు బాలింతలకు ఆరోగ్య సూచనలు తెలిపారు,. ఈ నెల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు గుడ్లు, బాలామృతం, పంపిణీ చేశామన్నారు.

'కోళ్లపెంపకంలో అధిక లాభాలు పొందండి'



నవతెలంగాణ - కొత్తకోట

పెరటి కోడి పిల్లల ద్వారా అధిక దిగుబడి పొంది లాభాలు పొందుతారని జడ్పీ వైస్ చైర్మన్ వామన్ గౌడ్ అన్నారు. బుధవారం కొత్తకోట మండల పరిధిలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పెరటి కోడి పిల్లలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్కో లబ్ధిదారునికి 25 కోడి పిల్లలను అందించామన్నారు.పెరటి కోళ్ల పెంపకం ద్వారా ఉపాధి పొందవచ్చని అలాగే వాటి నుంచి వచ్చిన గుడ్లను ఆహారంగా తీసుకోవడం ద్వారా పోషకాలు సమృద్ధిగా లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుంత మౌనిక, మండల పశు వైద్యాధికారి డాక్టర్ బి విజయ్ కుమార్, కౌన్సిలర్ అయ్యన్న, జిల్లా అధికార ప్రతినిధి గాడిల ప్రశాంత్, మాజీ సీడీసీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, సత్యం యాదవ్, శ్రీనుజి, రాజ్ కుమార్, మహేష్, వికాస్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ రవీందర్ రెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ శిల్ప, గణేష్, ఆఫీస్ సభార్డినెట్ లు కుతుబుద్దిన్, రఘునందన్, నాగరాజు, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఇండ్ల కోసం భూ పోరాటం : సీపీఐ(ఎం)



నవతెలంగాణ- అమరచింత

ఇండ్ల కోసం భూ పోరాటం రోజురోజుకు ఉధృతంగా మారుతుందని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి, మున్సిపల్ వైస్ చైర్మన్ జిఎస్ గోపి అన్నారు. బుధవారం అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని దుంపాయి కుంటలో జరుగుతున్న ఇంటి స్థలాల కోసం భూ పోరాటం జరుగుతున్న పోరాటాన్ని ఆయన సందర్శించి మాట్లాడుతూ. ఇక్కడ ఇల్లు లేని వారు తడకలతో గుడిసెలు వేసుకున్నారు. వారు ఇక్కడే వంట వార్పు బీడీలు మొగ్గం పని ఇతర పనులను దగ్గర చేసుకోవడం జరుగుతుందన్నారు. ఇంకా ఎవరైనా నిజమైన ఇంట్లో లేని వారు ఉంటే వచ్చి మాకు కలవాలని ఆయన పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల క్రితం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని నిరుపేదలకు పట్టాలి ఇవ్వడం జరిగిందని కానీ ఇచ్చిన ప్లాట్లకు పొజిషన్ హద్దులు చూపించలేదని ఆయన అన్నారు. వారిచ్చిన ప్లాట్ లోనే అర్హులైన లబ్దిదారులు గుడిసెలు వేసుకొని దాదాపు నూట ఇరవై రోజులుగా నిరసనతో దీక్ష చేస్తున్న ఈ అధికారులు పట్టించుకోవడం పట్టించుకోకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. గతంలో మీరు ఇచ్చిన ప్లాట్లే కదా అందులో సర్వే చేయించి నిజమైన అర్హులకు పొజిషన్ అద్దులు చూపించి ఇంట్లో నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నిరుపేదలైన వారిని గుర్తించి సర్వే చేయించి వారికి పొజిషన్ హద్దులు చూపించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ఆయన ప్రభుత్వ అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో లబ్దిదారులు పలువురు పాల్గొన్నారు.

విద్యార్థులు బంగారు భవిష్యత్తును ఎంచుకోవాలి : ఎంపీపీ



నవతెలంగాణ -పెద్దమందడి.

పోటి ప్రపంచంలో విద్యార్థులు ముందుండి బంగారు భవిష్యత్ ను ఎంచుకోవాలని ఎంపీపీ మెగారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనం ఆవరణంలో మండల స్థాయి బోధనా బ్యాస సమగ్ర మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మెగారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకొని బంగారు భవిష్యత్తు తీర్చిదిద్దు కోవాలన్నారు. ప్రభుత్వం పాఠశాలలు ప్రయివేట్ పాఠశాలలకు ధీటుగా పనిచేస్తున్నాయని ఎంపీపీ మేఘారెడ్డి, జిల్లా విద్యాధికారి రవీందర్, జడ్పీటీసీ రఘుపతిరెడ్డి అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రయివేట్ పాఠశాల లకు ధీటుగా పని చేస్తున్నాయని, ఉపాధ్యాయులు నిరంతరం నేర్చుకుంటు ఉంటే తప్ప విద్యార్థులకు న్యాయం చేయలేమన్నారు. ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశా లలను చదువుకొని బంగారు భవిష్యత్ తీర్చిదిద్దు కోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు చదువు మౌలిక వసతుల కోసం తమ వంతుగా సహాయం చేస్తామని వారు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలోని మౌలిక వసతులను కలిగి ఉండాలని అన్నారు. ప్రభుత్వం మధ్యాహ్నం భోజనం, దుస్తులు, పాఠ్య పుస్తకాలను అంద జేయడం జరుగుతుందని అన్నారు.ఎప్పటికప్పుడు టీచింగ్, లర్నింగ్ టెక్నిక్ లను అందిపుచ్చుకోవాలని, విద్యార్థుల అవగాహన, సంగ్రహణ శక్తిని బట్టి బోధన ఉండాలన్నారు. విద్యాశాఖలో తొలిమెట్టు కార్యక్రమం అభినంద నీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయశంకర్,ఎంపీడీఓ అఫ్జల్, సర్పంచ్ వెంకటస్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆయా గ్రామాల ఉపాధ్యా యులు. గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దాం

- కాంగ్రెస్ పార్టీ పిసిసి కమిటీ సభ్యులు కే. ప్రశాంత్ కుమార్ రెడ్డి.



నవతెలంగాణ-అమరచింత

కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేద్దామని పార్టీ సీనియర్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి చర్చించిన కాంగ్రెస్ పార్టీ పిసిసి కమిటీ సభ్యులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి. బుధవారం అమరచింత మండల పరిధిలోని ఈర్లదిన్నె గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులతో కార్యకర్తలతో కలిసి ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలకు ప్రతి ఒక్కరి పెద్దల సహకారం ఉండాలని వారికి కాంగ్రెస్ పార్టీ నేను అండగా ఉంటానని వారికి భరోసా కల్పించారు. గ్రామం యొక్క కాంగ్రెస్ పార్టీ స్థితిగతులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాధితుల వివరాలను సేకరించి వారి కి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు ఒక సైనికులుగా అడుగు ముందుకు వేసి పని చేయాలని ఆయన సూచించారు. మీకు కాంగ్రెస్ పార్టీ నేను మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఏ సమస్య వచ్చినా ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ముందుండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జుబేర్ అహ్మద్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు విష్ణువర్ధన్ యాదవ్, మైనార్టీ పట్టణ అధ్యక్షులు అయుబ్, టౌన్ సెక్రెటరీ మా నన్, రంగారెడ్డి ,హనుమంతు, వెంకట్ రెడ్డి, బాలరాజు ,నరసింహులు ,గోవిందు, శివారెడ్డి, సుధాకర్, బుచ్చన్న శేఖర్ తిరుపతి వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

వనపర్తి వ్యవసాయ మార్కెట్లో అవినీతిని అరికట్టాలి

- రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముమ్మడి పరమేశ్వర చారి



నవ తెలంగాణ - వనపర్తి

వనపర్తి వ్యవసాయ మార్కెట్లో చోటు చేసుకుంటున్నా అవినీతిని అరికట్టాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉమ్మడి పరమేశ్వర చారి డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ముమ్మడి పరమేశ్వరాచారి ఆధ్వర్యంలో బుధవారం వనపర్తి వ్యవసాయ మార్కెట్ ను వారు సందర్శించారు. ఈ సందర్భంగా పరమేశ్వరాచారి మాట్లాడుతూ రైతుల సుమారు ఐదు నెలల పాటు కష్టపడి పండించిన పల్లి రేటు బుధవారం అత్యధికంగా ధర రూ.8717. రూపాయలు అత్యల్పంగా రూ.5817 పలికినందున ధరలు లేకరైతులు అవస్థలు పడుతున్నారన్నారు. గతంలో రెండుసార్లు సందర్శించి మార్కెట్లో రోజువారి పల్లిరేట్ల బోర్డును ఏర్పాటు చేయాలని అధికారులకు విన్నవించిన పట్టించనట్టుగా వ్యవహరిస్తున్న తీరును చూస్తూ ఉంటే రైతులను నట్టేట ముంచే వ్యవహారంగా ఉన్నదన్నారు. వనపర్తి వ్యవసాయ మార్కెట్ను ఇంటర్నేషనల్ మార్కెట్ గా తీర్చిదిద్దాలని ఆలోచన ప్రభుత్వం ఉన్నా అధికారులు మాత్రం పట్టించుకోన్నట్టుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా స్పందించి మార్కెట్లో రోజువారి పల్లి రేట్ల ను బోర్డుపైన ప్రతిరోజు రాయాలని, రైతులకు పల్లికి కనీస మద్దతు ధర పదివేల రూపాయలు వచ్చే విధంగా చూడాలని అదేవిధంగా రైతులకు కనీసం తాగడానికి నీరు కూడా లేనందున రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా స్పందించి రైతులకు మార్కెట్లో కనీస వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు యాదయ్య గౌడ్, సువర్ణ, పెద్ద మల్లయ్య భాస్కర్, రాము, హనుమంతు, వెంకటయ్య నరసింహ పాల్గొన్నారు.

'సంఘర్ష యాత్రను విజయవంతం చేయండి'

నవతెలంగాణ- వనపర్తి

సంక్షేమ బోర్డు సాధన ఆర్టీసీ పరిరక్షణ కోసం చేపట్టిన సంఘర్షణ యాత్ర నేడు వనపర్తికి చేరుకోనున్నదని, ఈ యాత్రను విజయవంతం చేయాలని తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్డు ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి సూర్యవంశం కార్లు ఆటోల డ్రైవర్లు, కార్మికులను కోరారు. వనపర్తి పట్టణ కార్ల అడ్డా, ఆటోల అడ్డా దగ్గర యాత్రను విజయవంతం చేయాలని బుధవారం డ్రైవర్లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సూర్యవంశం రాము, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ లు మాట్లాడారు. జనవరి 3న ఖమ్మంలో ప్రారంభమై జనవరి 11న సంగారెడ్డిలో యాత్ర ముగింపు ఉంటుందన్నారు. రవాణా రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీని పరిరక్షించాలన్నారు. మోటార్ వాహన చట్టం 2019లో సవరణలు చేయాలని, కేరళ రాష్ట్రంలోని సవారి యాప్ తరహా యాపును దేశవ్యాప్తంగా తీసుకురావాలన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలన్నారు. పెంచిన ఓవర్ లోడ్ పెనాల్టీలు తగ్గించాలని, హైవేల పై ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్ల ఎత్తును తగ్గించాలన్నారు. కార్మికులు కోరిన చోట అడ్డాలు, పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాకు గురువారం సాయంత్రం నాలుగు గంటలకు ఆర్టీసీ డిపో దగ్గర సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు ఎస్ వీరయ్య, పి శ్రీకాంత్ లు పాల్గొంటారన్నారు. కాబట్టి డ్రైవర్స్, ఓనర్స్ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డ్రైవర్స్ శివాజీ, శ్రీను, శంకర గౌడ్, గంధం రాజు, శివయ్య, కురుమయ్య, వివిధ అడ్డాల దగ్గర డ్రైవర్లు పాల్గొన్నారు.

శ్రీరంగాపూర్ : నేడు నిర్వహించే సంఘర్ష యాత్ర ,సభను విజయవంతం చేయాలని,సంక్షేమ బోర్డు సాధనకై/ఆర్టీసీ పరిరక్షణకై, జీపు యాత్రమండల కేంద్రంలో, మహాత్మ జ్యోతిరావు పూలే చౌరస్తా దగ్గర యాత్రను విజయవంతం చేయాలని సమావేశం ఏర్పాటు నిర్వహించారు.ఈ సందర్భంగా తెలంగాణ పబ్లిక్ ప్రైవేట్ రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి సూర్యవంశం రాము మాట్లాడుతూ జనవరి 3న ఖమ్మంలో ప్రారంభమై జనవరి 11న సంగారెడ్డిలో యాత్ర ముగింపు ఉంటుందని. రావాణా రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీని పరిరక్షించాలి. హైవేల పై ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్ల ఎత్తును తగ్గించాలి, కార్మికులు కోరిన చోట అడ్డాలు, పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేయాలి. వనపర్తి జిల్లాకు జనవరి 5వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు పెబ్బేర్ సుభాష్ చంద్రబోస్ చౌరస్తా దగ్గర సభ ఏర్పాటు చేశామన్నారు. ముఖ్య అతిథులుగా యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ,కార్యదర్శులు. ఎస్ వీరయ్య. పి శ్రీకాంత్ లు పాల్గొంటారు, కాబట్టి డ్రైవర్స్. ఓనర్స్ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో డ్రైవర్స్ నాయకులు , రాజు, బాల్య మియా నవీన్, హఫీజ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పెబ్బేరు : జనవరి 3న ఖమ్మంలో ప్రారంభమై జనవరి 11న సంగారెడ్డిలో యాత్ర ముగింపు ఉంటుందని ,ఐదో తేదీన వనపర్తి లో జరిగే యాత్ర సభను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షు లు ఎం రాజు ఒక ప్రకటనలో కోరారు. రావాణా రంగ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీని పరిరక్షించాలి మోటార్ వాహన చట్టం 2019లో సవరణలు చేయాలని తెలిపారు. కేరళ రాష్ట్రంలోని సవారి యాప్ తరహా యాపును దేశవ్యాప్తంగా తీసుకురావాలని అని, పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. వనపర్తి జిల్లాకు జనవరి 5వ తేదీ సాయంత్రం ఐదుగంటలకు సుభాష్ చంద్రబోస్ చౌరస్తా దగ్గర సభ ఏర్పాటు చేయడం జరుగుతుంది ముఖ్య అతిథు లుగా యూనియన్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు ఎస్ వీరయ్య పి శ్రీకాంత్ లు పాల్గొంటారు కాబట్టి డ్రైవర్స్ ఓనర్స్ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు ఒక ప్రకటన లో కోరారు.

ఈ నెల 6న ఉచిత వైద్యశిబిరం

నవతెలంగాణ -బిజినేపల్లి

ఈ నెల 6న ఏనుగొండలో మెగాఉచిత వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు పాస్టర్ కే విజయ భాస్కర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ.. ఉచిత శిబిరంలో అన్ని రకములైన వ్యాధులు గురించి తెలియజేసే ఎస్వీఎస్ మహబూబ్నగర్ వారిచే వైద్యులు చిన్నపిల్లల వ్యాధి నిపుణులు స్త్రీ వ్యాధి నిపుణులు, కంటి వ్యాధి నిపుణులు, శస్త్ర చికిత్స నిపుణులు అన్ని పరీక్షలు చేసి వారికి ఉచితంగా మందులు అందివ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ శిబిరానికి వచ్చేవారు తమ ఆరోగ్యశ్రీకార్డు, తెల్లరేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, తమ వెంట తీసుకుని రావాలని ఆయన కోరారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు వినియోగించుకొని ఆయన కోరారు.

కల్తీ మద్యంతో బలైన కుటుంబాలను ఆదుకోవాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు



నవతెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలో మంగళవారం బస్టాండ్ సమీపంలో ఉన్న మోతివైన్స్‌లో కల్తీ మద్యం సేవించి మృతిచెందిన కుటుంబాలను ఆదుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మద్యం సేవించి మృతిచెందిన నల్లవెల్లి గ్రామానికి చెందిన చంద్రయ్య మృతదేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కల్తీ మద్యంతో నిండు ప్రాణాలు బలైన కుటుంబాలను ప్రభుత్వమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే జోక్యం చేసుకొని కుటుంబాలకు న్యాయం చేసేవిధంగా కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు. సమగ్ర విచారణ చేసి వైన్స్ యజమానిపై చర్యలు తీసుకోవాలని ముందస్తుగా వైన్ షాప్‌ను సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్, మండల కార్యదర్శి అశోక్, నాయకులు కాశన్న, రామయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

అల్పాహారానికి దాతలు సహకరించాలి



నవతెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 200మంది విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఉదయం పూట నిర్వహిస్తున్న సమయంలో విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారానికి ఈ ప్రాంతంలోని దాతలు సహకరించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. కురుమయ్య కోరారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1992లో చదివిన మిడిదొడ్డి శేఖర్ అందించిన రూ. 5 వేల నగదు ఆర్థిక సహాయాన్ని ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడు తూ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు, పట్టణ పెద్దలు, దాతలు ఈ కార్యక్రమానికి సహకరించాలని కోరారు. ప్రతిరోజూ ప్రత్యేక తరగతులు నిర్వహించడంతో విద్యార్థుల విద్యాభివృద్ధికి ఉన్నత ఫలితాలకు విశేషంగా తోడ్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిల్లకంటి రవికుమార్, శేఖర్‌బాబు, యాదగిరి, సుధాకర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పరిమితికి మించి వాహనాలు నడిపితే చర్యలు



నవతెలంగాణ- కోడేరు

పరిమితికి మించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని మంత్రాలమ్మ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ఓ ఆటోలో పరిమితికిమించి జనాన్ని ఎక్కించుకున్న ఆటోను నిలిపి డ్రైవర్‌కు, ప్రజలకు అవగాహన కల్పించారు. పరిమితికి మించి జనాలను ఎక్కించుకోవడం చేత ప్రమాదాలు జరుగుతాయని ఆయన సూచించారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమించినట్లయితే కఠిన చర్యలు చేసుకుంటామన్నారు. పరిమితికి మించి జనాలను ఎక్కించు కున్న వాహనాలపై కేసు నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ- వెల్దండ

బడుగు బలహీన వర్గాలు కార్మికుల పక్షాన నిలిచేదే నవ తెలంగాణ దినపత్రిక అని ఐక్యత ఫౌండేషన్ సభ్యులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా నవతెలంగాణ నూతన సంవత్సర క్యాలెండర్ బుధవారం ఆమనగల్ పట్టణంలోని ఐక్యత ఫౌండేషన్ కార్యాలయంలో ఫౌండేషన్ చైర్మన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరంతరం ప్రజలు, కర్షకుల, కార్మికుల గురించి నిజ నిజాలు రాసే పత్రిక నవతెలంగాణ పత్రిక అని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ మెంబర్ వరప్రసాద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొండల్ యాదవ్,శ్రీపతి, వెంకట్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు ఆర్‌డీటీ సంస్థ పాడి గేదెల పంపిణీ

నవతెలంగాణ -పెదకొత్తపల్లి

మండల పరిధిలోని చిన్నకొత్తపల్లి గ్రామానికి చెందినమహిళలకు ఆర్‌డీటీ సంస్థ ద్వారా 15 గేదెలను పంపిణీ చేసినట్లు గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక్క గేదెకు రూ. 25 వేల సబ్సిడీగా అందించినట్లు ఆయన తెలిపారు. ఈ సంవత్సరం ఆర్‌డీటీ సంస్థ నుంచి గేదెల కొనుగోలుకు గ్రామానికి రూ. 3,75,000 రూపాయలు లబ్ధిదారులకు ఉచితంగా అందించినట్లు తెలిపారు.

బాధితుడికి పరామర్శ

నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలో చెరుకూర్ గ్రామానికి చెందిన అలీలోద్దీన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి మండల సమీపంలోని యెన్నం హాస్పటల్‌లో చికిత్స పొందుతున్నాడు. బుధవారం ఈ విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ విజేతారెడ్డి ఆస్పత్రిలోని అలీలోదిన్ను పరామర్శించి ఆరోగ్య విషయాలను డాక్టర్‌తో అడిగి తెలుసుకున్నారు.

నిత్యాన్నదానానికి విరాళం అందజేత

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

శ్రీ ఉమామహేశ్వరక్షేత్రంలో నిత్యాన్నదానానికి గాను పిరట్వానిపల్లి, ఆవులోనిపల్లి వాస్తవ్యులు చంద్రమౌళి అన్న కుమారుడు ఒబ్బు సుధీర్ ధర్మపత్ని సునీత వారి కుమార్తె సుదీక్ష, కుమారుడు శివక్ష్ రూ. 25 వేల 116 విరాళాన్ని అందించారని ఆలయ చైర్మన్ కందూరి సుధాకర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవస్థానం గతంలో కంటే చాలా అభివృద్ధి చెందిందని భక్తులకు అన్ని వసతులు ఏర్పాటు చేశారని అన్నారు. ఉమామహేశ్వర దేవస్థానం దర్శనార్థంకోసం వచ్చిన భక్తులకు నిత్యన్నదాన కార్యక్రమం అభివృద్ధిలో భాగంగా ప్రతిరోజూ ఐదువందల నుంచి వెయ్యిమందికి అన్నదానం పెడుతు న్నందున తమవంతుగా నిత్యాన్నదానికి విరాళాన్ని అందివ్వడం ఇవ్వడం సంతోషించదగ్గవిషయమన్నారు. ఈ కార్యక్రమంలో ఈవో శ్రీనివాసులు, అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత

నవతెలంగాణ -వెల్దండ

మండలంలోని చెందిన గుద్దటి బల్‌రాజు అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబాన్ని సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ బుధవారం పరామర్శించి ఓదార్చారు. అనంతరం మృతుడి కుటుంబానికి రూ. 5 వేల అర్థిక సాయం అందజేశారు. అదేవిధంగా ఉప్పల్ ట్రస్ట్ ఆధ్వ ర్యంలో బాలరాజు కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యుల ద్వారా రూ. 5వేలు ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య..

- ఉపాధ్యాయుల బోధన అభినందనీయం
- జెడ్పీ చైర్ పర్సన్ శాంతకుమారి రవీందర్



నవతెలంగాణ - ఊరుకొండ

ప్రభుత్వ పాఠశాలల్లోనే మెరుగైన విద్య అందేలా చర్యలు తీసుకుం టుందని.. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఎంతో కష్టపడి విద్యాబోధన చేయడం అభినందనీయమని జెడ్పీ చైర్‌పర్సన్ శాంతకుమారి రవీందర్ అన్నారు. బుధవారం మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎంఈవో బాస్‌నాయక్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన విద్యాబోధన సామాగ్రినీ (టీఎల్ఎం) తీసుకువచ్చి అద్భుతంగా నిర్వహించిన మండల స్థాయి టీఎల్ఎం మేళా కార్యక్రమానికి జెడ్పీ చైర్‌పర్సన్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.. ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఎంతగానో కష్టపడి విద్యా బోధన సామాగ్రిని సమకూర్చడం.. వాటిని విద్యార్థులు సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. తెలుగుభాషా పరిజ్ఞానంలో రాజాలపల్లి, మాదారం, ఊరుకొండపేట పాఠశాలలు ప్రథమ ద్వితీయ తృతీయ స్థానంలో నిలిచాయి. ఇంగ్లిష్ భాషపరిజ్ఞానంలో ఊరుకొండపేట, ముచ్చర్లపల్లి, బొమ్మరాజుపల్లి ప్రథమద్వితీయ, తృతీయస్థానంలో నిలిచాయి. గణితశాస్త్రంలో రాచాలపల్లి, బాల్యలోక్యా తండ, రేవల్లి గ్రామాల ప్రాథమిక ప్రాథమిక ఉన్నత పాఠశాలలు ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచాయి. పరిసరాల విజ్ఞానంలో ముచ్చర్లపల్లి, రాచాలపల్లి, ఊరుకొండపేట ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు ప్రథమ ద్వితీయ తృతీయ స్థానంలో నిలిచాయని నిర్వాహకులు తెలిపారు. గెలుపొందిన వారికి ఈ సందర్భంగా బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ అరుణ్ కుమార్ రెడ్డి, కో -ఆప్షన్ మెంబర్ కలీం పాషా, ఎంఈవో బాసునాయక్, మండల నోడల్ ఆఫీసర్ వెంకటరమణ, ఎంపీడీవో ప్రభాకర్, క్లస్టర్ ప్రధానోపాధ్యాయులు శ్రావణ్, పాఠశాల హెచ్ఎం బాలయ్య, ఎస్ఎంసీ చైర్మన్ రజిత, ఉప సర్పంచ్ నారాయణ, ఉపాధ్యాయ సంఘం నాయకులు వెంకటేశ్వర్‌గౌడ్, సత్యనారాయణ, పర్వతాలు, రాములు, లక్ష్మణ్, చంద్రశేఖర్, లక్ష్మీనరసింహ, రిసోర్స్‌పర్సన్స్ శ్రీనివాసులు, రఘురాం, వెంకటేశ్వర్లు, సుబాన్, జమీల్, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

మిర్చి పంట రైతులను ఆదుకోవాలి: ఏఐకేఎస్



నవతెలంగాణ- తాడూర్

రైతులకు ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏఐకేఎస్ డిమాండ్ రిమాండ్ చేశారు. బుధవారం మండలం గుంతకోడూరులో మిర్చి పంటను పరిశీలించిన రాష్ట్ర రైతు సంఘం సహాయ కార్యదర్శి వార్ల వెంకటయ్య అనంతరం మాట్లాడుతూ.. దాదాపు మండల వ్యాప్తంగా వెయ్యి ఎకరాలలో రైతులు మిర్చిపంట వేశారన్నారు. కుబేర కళాస్ కంపెనీలకు చెందిన మిర్చిపంట వేశారని అన్నారు. గుంతకోడూరు గ్రామానికి చెందిన రైతులు ఉడతల నిరంజన్, గౌచ్చంద్రయ్య, సుల్తాన్‌గౌడ్, శ్రీశైలం వ్యవసాయపొలంలో మిర్చి పదిఎకరాలు వేసిన మిర్చిపంటకు ఎయిర్ కుళ్లు బ్లాక్ టిప్స్, దుంపతెగుళ్లతో గుంపులుగా గుంపులుగా చచ్చిపోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారని ఆయన అన్నారు. వ్యవసాయ అధికారులు రాసిచ్చిన మందులు పిచికారి చేసిన ఫలితం లేదన్నారు. ఎకరాకు రూ. లక్షా వరకు పెట్టుబడి పెట్టామని ఆరుగాలం కష్టపడిన చేతికి వచ్చిన మిర్చి పంట సచ్చిపోవడంతో ఆదుకునే ఎవరని ఆయన ప్రశ్నించారు. మిర్చి పంటతో నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకొని ఎకరాకు రూ. లక్షా నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి కృష్ణాజి, డి బాలమురళి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శిమారెడు శివశంకర్, ఏఐఎస్ఎఫ్ జిల్లావర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్ముకుంట శ్రీనివాసులు, కే శ్రీనివాసులు శ్రీశైలం, మున్నా, రవీందర్, మధుకర్, చెన్ననాగయ్య, సంగిశెట్టి, ఆంజనేయులు మధు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీలను పరిశీలించిన పీడీ



నవతెలంగాణ- పెంట్లవెల్లి

మండలంతోపాటు జటప్రోలు, గోప్లాపూర్, కొండూరు, గ్రామాల్లో బుధవారం స్థానిక ఎంపీడీవో రామయ్యతో కలిసి నర్సరీలను పీడీ రాజేశ్వరి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు ఆమె సూచనలు చేశారు. పెండింగ్లో ఉన్న ఇంకుడు గుంతలు సంబంధించిన లబ్ధిదారుల వివరాలు పంపించాలని సూచించారు. రైతులకు సంబంధించిన భూమి చదును చేయటదరఖాస్తులు తీసుకొని వారికి పనికల్పించాలన్నారు. అలాగే జటప్రోలు, గోప్లాపూర్ ఫీల్డ్ అసిస్టెం ట్లను, గ్రామంలో జరిగే పని దినాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఒకేసారి వందల మందికి పని కల్పించకుండా పనికి అవసరమైన తక్కువ గ్రూపులతో పని చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామయ్య, ఏపీవో మోహన్‌కృష్ణ, టీఏలు, జటప్రోలు సర్పంచ్ ఎస్కే కాజా, సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, కొండూరు సర్పంచ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బోధనోపకరణలతో బోధించాలి

- జెడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్య యాదవ్



నవ తెలంగాణ -పెద్దకొత్తపల్లి

మండలంలోని అన్ని పాఠశాలల్లో బోధనతోపాటు బోధనోపకరణలతో విద్యను బోధిస్తే విద్యార్థులకు చక్కగా అర్థమయి జ్ఞాపకశక్తి పెరుగుతుందని స్థానిక జెడ్పీటీసీ మేకల గౌరమ్మచంద్రయ్య అన్నారు. బుధవారం తొలిమెట్టులో భాగంగా స్థానిక ఉన్నత పాఠశాలలో ఎంఈవో చంద్రుడు బోధన మేళకు స్థానిక జెడ్పీటీసీ మేకల గౌరమ్మచంద్రయ్యయదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మేకల గౌరమ్మ చంద్రయ్యయాదవ్ మాట్లాడుతూ.. బాలలను రేపటి భావిభారత విద్యావేత్తలుగా, నేతలుగా అందించాలని అంతటి ప్రతిభ ఉపాధ్యాయుల్లోనే ఉందని ఆమె గుర్తుచేశారు. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధవహించి విద్యను బోధించి భావితరాలకు అందించాలని ఆమె కోరారు. అనంతరం బోధనకు ఉపకరించే పరికరం తయారు చేసిన ఉపాధ్యాయులకు ప్రోత్సాహక బహుమ తులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి యాదగిరి, ప్రధానో పాధ్యాయులు ఉమాదేవి, మదిలేటి, అంజయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కోడేరు: తొలి మెట్టు కార్యక్రమం లో భాగంగా మండల స్థాయి బోధన ప్రకారం స్థానిక ఎంఆర్సీ కార్యాలయంలో నిర్వహించారు. టీఎల్ఎం మేళాలో భాగంగా మండలంలోని అన్ని పాఠశాలలో తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులో టీఎల్ఎంను తయారు చేసుకొని ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి జిల్లా మానిటరింగ్ అధికారి సతీష్‌కుమార్ హాజరయ్యారు. కార్యక్రమంలో భాగంగా ముగింపు కార్యక్రమానికి మండల ఎస్సై నరేందర్ రెడ్డి, బీరం ఫౌండేషన్ మండల సభ్యులు రాజశేఖర్ గౌడ్ , మండల నోడల్ అధికారి నిర్మల, కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు కృష్ణయ్య మరియు భాస్కర్ శర్మ హాజరై పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బీరం ఫౌండేషన్ ద్వారా ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి సహకారంతో బహుమతులు అందజేశారు.

నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారాసింగ్



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారా సింగ్

నవతెలంగాణ-తెలకపల్లి

నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం తారాసింగ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ సభ్యత్వ నమోదు క్యాంపియన్ కార్యక్రమం నిర్వహించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యారంగాన్ని గాలికొదిలేశాయనీ, ప్రైవేట్ శక్తులకు పాలక వర్గాలు కొమ్ముకాస్తున్నాయన్నారు. పాఠశాల విద్యలో, ఉన్నతవిద్యలో, ఉపాధ్యాయ విద్యలో, వృత్తి విద్యలో అనేక విద్యార్థి వ్యతిరేక ప్రతిపాదనలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విద్యావిధానం సమాజ గమనాన్ని తిరోగమింపజేస్తుందన్నారు. కేంద్ర బడ్జెట్‌లో విద్యారంగానికి కనీస నిధులు కేటాయించకుండా నూతన విద్యా విధానం ఎలా అమలు చేస్తారన్నారు. ఈ విద్యావిధానం అట్టడుగు వర్గాల రిజర్వేషన్లపై, రీయిం బర్స్మెం ట్‌పై పరోక్ష దాడి చేస్తుందన్నారు. పరిశోధక విద్యార్థుల ఫెలోషిప్‌లలో కోత విధిస్తున్నారని, మైనారిటీ పరిశోధక విద్యార్థులకిచ్చే ఫెలోషిప్‌లలో గణనీ యంగా కోత విధిస్తున్నారన్నారు. విద్యార్థుల మెదళ్లలో మత ఛాందస భావాజాలాన్ని చొప్పించేందుకు ఈ విద్యా విధానాన్ని పావుగా వాడు కుం టున్నారన్నారు. పాఠశాలలో మధ్యాహ్నం పెట్టి భోజనానికి పెరిగిన ధరల కనుగుణంగా పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అభిలాష్, బన్ని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్‌నాయకులు



నవ తెలంగాణ -కందనూలు

హైదరబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో బుధవారం నాగర్‌కర్నూల్ మండలంలోని మంతటి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అవంచ సత్యం, రిటైర్డ్ టీచర్ పాదాల భగవంతు ఆధ్వర్యంలో 45మంది కాంగ్రెస్‌ని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే గ్రామానికి చెందిన బీఎస్పీకి చెందిన 15మంది కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమములో బీఆర్ఎస్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఈశ్వర్‌రెడ్డి, జెడ్పీటీసీ శ్రీశైలం యాదవ్, మండల ప్రెసిడెంట్ మాధవరెడ్డి, చంద్రషేకర్ రెడ్డి, కేశవులుగౌడ్, నాయకులు రామకృష్ణ, జానకి రాములు, డీలర్ శ్రీను, పుల్లయ్య, తిక్కాలి యాదగిరి, బాలచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు భరోసా నిస్తున్న స్త్రీనిధి సురక్ష

నవతెలంగాణ- పెంట్లవెల్లి

మండలంలో మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో స్త్రీనిధి సురక్ష పథకం మహిళా సంఘ సభ్యులకు భరోసా నిస్తున్నదని మండల సమాఖ్య అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ గౌసుద్దీన్, మండల సమాఖ్య అధ్యక్షురాలు శోభ తెలి పారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ రుణం పొందిన సభ్యురాలు అనుకొని రీత్యా మరణించినట్లు అయితే సంఘానికి, సభ్యురాలు కుటుంబానికి ఆ రుణం భారంగా మారకుండా రుణ చెల్లింపులు నిలుపేస్తుందన్నారు. బుధవారం మండలంలోని సమాఖ్య భవనంలో అన్ని గ్రామ సంఘాల ప్రతినిధులతో ఈసీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో స్త్రీనిధి రుణం పొంది మృతిచెందిన సభ్యురాలికి మంజూరైన రూ. 50వేల ఇన్సూరెన్స్ చెక్కును సభ్యురాలి భర్తకు అందజేశారు. పేద మహిళల ఆర్థికంగా బలోపేతం దిశగా స్త్రీనిధి రుణాలు మంజూరు చేస్తున్న దన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘాల లీడర్‌లు, సీసీలు మంతమ్మ, శోభారాణి, వీవోఏలు చెన్నమ్మ, మురళి, మధు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మార్పీస్ ఆవిర్భావదినోత్సవం

నవతెలంగాణ- కందనూలు:

జిల్లా కేంద్రంలోని ఎంఆర్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం ఎస్సీ భవనంలో జిల్లా కన్వీనర్ గూట విజయ్ మాదిగ జెండాను ఆవిష్కరించారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగల హక్కుల ఆత్మ గౌరవ, అస్తిత్వంకోసం 27 సంవత్సరాల క్రితం ఏర్పడ్డ ఎంఆర్పీఎస్ జెండా, నేడు అన గారిన వర్గాలకు అండగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా నాయకులు నల్లగంటీ నాగన్న, యాకోబు, వెంకటయ్య, జిల్లా కార్యదర్శి మిద్దెరాములు, వెంకటస్వామి, జాంపుల్ బోనాసీ రాజు, మాదిగలు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్లపై అప్రమత్తంగా ఉండాలి :ఎస్సై

నవతెలంగాణ -పెంట్లవెల్లి



మండలంలోని జటప్రోలులో బుధవారం, సైబర్ నేరగాళ్లపై ప్రజల అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై రమేష్ రెడ్డి, సర్పంచ్ ఖాజా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజలకు సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు రైతుల అకౌంట్లో డబ్బును జమ చేశారు. ఆ డబ్బును కాజేసే పనిగా ఆన్లైన్ సైబర్ మోసగాళ్లు ప్రజలకు ఫోన్లు చేసి ఓటీపీలు చెప్పండి అని మోసం చేస్తున్నారని, అలాంటి ఫోన్లు ఎవరైనా సైబర్ నేరగాళ్లు చేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. అలాగే చదువుకున్న యువతకు ఉద్యోగాలు ఇస్తామని నెలకు వేలకు వేలు జీతాలు ఇస్తామని వారి నుంచి డబ్బులు ముందే వసూలు చేసి మోసాలు చేస్తున్నారన్నారు. అలాంటి వారిని నమ్మొద్దని యువతకు ఆయన సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎస్సై రామేశ్వర్ రెడ్డి, ఏఎస్ఐ చంద్రయ్యకు గ్రామపెద్దలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు సిబ్బంది, గ్రామస్తులు బంగారు వెంకటస్వామి, నూర్‌భాషా, ఎర్ర వెంకటస్వామి, గ్రామ పెద్దలు ప్రజలు యువకులు పాల్గొన్నారు.

నేటి దూడలే రేపటి పాడి పశువులు

- జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి వి రమేష్

నవతెలంగాణ -అచ్చంపేట

నేటి దూడలే రేపటి పాడి పశువులని ఆవు దూడలను రైతులు జాగ్రత్తగా పెంచాలని జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి వి రమేష్ అన్నారు. మండలంలోని ఇనోల్ ప్రాథమిక పశువైద్య కేంద్రంలో బుధవారం కృత్రిమ గర్భధారణ ద్వారా పశువులకు జన్మించిన మేలు జాతి దూడల ప్రదర్శిం చారు. ఈ శిబిరానికి జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి వి రమేష్ హాజరైయ్యారు. ఈ శిబిరంలో 54 ముర్రా, 6 ఒంగోలు జాతి దూడలను ప్రదర్శించారు. రైతులను ఉద్దేశించి డాక్టర్ రమేష్ మాట్లాడుతూ.. ఇంటిలో పుట్టిన దూడలను శాస్త్రీయ పద్ధతిలో పోషించినట్లు అయితే ఆరోగ్యంగా పెరిగి పెద్దవై మంచి పాడి పశువులుగా వృద్ధిచెందుతాయని అన్నారు. దూడల పుట్టిన వెంటనే ముక్కు రంధ్రాలను శుభ్రం చేయాలని అన్నారు. పుట్టిన 10 వ రోజు మొదటిసారి నట్టల మందు తాపించాలని తదుపరి ప్రతి 21రోజులకు ఒక్కసారి 3నెలల వరకు తాపించాలని సుచించారు. ఈ కార్యక్రమంలో ఇనాల్ పశువైద్య అధికారి డాక్టర్ రంజిత్ కుమార్, జేవీవో కుమార్, మిరజ్ అహ్మద్, వంద మంది రైతులు పాల్గొన్నారు.



విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ -కందనూలు

విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య చూస్తూ ఊరుకోదని విద్యార్థులు తలచుకుంటే పాలక ప్రభుత్వాలు పతనం కాకతప్పదని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రేమ్ కుమార్ అన్నారు. జిల్లా సమితి ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జిల్లా సంక్షేమ హాస్టల్స్ నూతన కన్వీనర్ కమిటీని ఎన్నుకున్నారు. నూతన కన్వీనర్‌గా సోమశేఖర్, కో-కన్వీనర్‌గా మల్లికార్జున్ ఎన్నుకున్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, హాస్టల్ సమస్యలు పరిష్కరించకపోతే జిల్లా వ్యాప్తంగా అన్ని సంక్షేమ హాస్టల్స్ నుంచి భారీగా విద్యార్థుల తరలివచ్చి కలెక్టర్ ఆఫీస్ ని ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు స్టీఫెన్, తరుణ్, ప్రేమ్, మధు, చిన్న, సందీప్, అఖిలేష్, నవీన్, భూషణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

టీఎంఎల్ మేళ రాష్ట్రస్థాయికి ఎంపికైన సిర్సవాడ జెడ్పీహెచ్ఎస్ హైస్కూల్

నవతెలంగాణ -తాడూ ర్

మండల పరిధిలోని మంగళవారం నిర్వహించిన తొలిమెట్టు టీఎంఎల్ మేళా ప్రదర్శనలో భాగంగా సిర్సవాడ జెడ్పీహైస్కూల్ రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎంలు జనార్దన్, తిరుపతయ్య తెలిపారు. ఈ ప్రదర్శనలో ముఖ్యఉద్దేశం దూరప్రాంతాలు రాత్రివేళలో ప్రయాణం చేయడం ద్వారా ప్రమాదాల బారిన పడకుండా డ్రైవర్ అలర్టివ్ సిస్టం డ్రైవర్లు మేలు కొల్పడం జరుగుతుందని దీని ద్వారా డ్రైవర్ అలర్ట్ అయ్యి ప్రమాదాలు జరగకుండా చూసుకునే అవకాశం ఉంటుందని ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశమ న్నారు. ఈనెల 9న నిర్మల్ జిల్లాలో ప్రదర్శన ఉంటుందన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైనందుకు చిన్నారులు సూర్య, మనోజ్ఞను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అభ్యాసన సామాగ్రి పంపిణీ

బల్మూరు: మండలంలోని కొండనాగుల ప్రాథమిక పాఠశాలలో మండల స్థాయి బోధనా అభ్యసన సామాగ్రి ప్రదర్శన నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల నుంచి బోధనాభ్యాసన సామాగ్రిని ప్రదర్శించారు. మొత్తం 264 ప్రదర్శనలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో ఆర్ రామారావు, మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతిఅరుణ, మండల నోడల్ ఆఫీసర్ జీవన్‌కుమార్, కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాసమూర్తి, విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి

నవతెలంగాణ -కందనూలు

పట్టణ కేంద్రంలో సీఐటీయూ ఆఫీసులో వికలాంగుల హక్కుల జాతీయ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల బాలీశ్వర్ లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంధుల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల జిల్లా మహిళ కన్వీనర్ తిరుపతమ్మ, సభ్యురాలు శ్రీలక్ష్మి దేవి, శ్రీనివాసులు, ఆంజనేయులు, జిల్లా కమిటీ సభ్యులు లింగం గంగన్న నర్సోజి తదతరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

బిజినేపల్లి: మండలానికి చెందిన వడ్డె లక్ష్మయ్య మంగళవారం రాత్రి సమయంలో గుండె పోటు రావడంతో మృతి చెందాడని కుటుంబ సభ్యులు తెలిపారు. మండల రైతు సమితి అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి బుధవారం ఉదయం పరా మర్శించి రూ. 5వేలు ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందించారు.ఆయనతోపాటువడ్డేనర్సింహులు,కురుమయ్య, శివ,అంజి ఉన్నారు.

ధరూర్: కొద్దిరోజుల క్రితం కర్నూల్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గద్వాల పట్టణానికి చెందిన పట్టణ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు ఉలిగేపల్లి వీరయ్య ఇటీవలే మృతిచెందారు.బుధవారం వారి స్వగృహానికి మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ ప్రత్యేకంగా వెళ్లి వారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఆకస్మికంగా సబ్ సెంటర్ల తనిఖీలు



నవతెలంగాణ - గట్టు

మండలంలోని ఆలూరు, గట్టు, బోయ్యలగూడెం, మాచర్ల సబ్‌సెంటర్లను ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మారుతినందన్ మరియు కో-ఆర్డినేటర్ శ్యాంసుందర్, సూపర్వైజర్ మక్బూద్, బుధవారం వ్యాధినిరోధక టీకాల కార్యక్రమంలో చేస్తున్న ఎఫ్ఐపీవీ వ్యాక్సిన్‌ను మరియు పిల్లల యొక్క జాబితాను తనిఖీ చేశారు. అదేవిధంగా న్యూట్రిషన్ కిట్లు ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో ఇచ్చిన సంఖ్యను మరియు ఆశాకార్యకర్తల వారీగా ఎల్ఎంపీ రికార్డులను పరిశీలించారు. మరియు ఎన్సీడీ క్యాంపులను ఏర్పాటు చేసుకొని 30సంవత్సరాల పైబడిన వారందరికీ స్క్రీనింగ్ క్యాంపులో నిర్వహించాలని సరైన సమయంలో మందులు పంపిణీ చేసి ఆన్లైన్లో పొందుపరిచాలని ఏఎన్ఎంలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, గ్రామ ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

6న స్కీమ్ వర్కర్ల నిరసన



నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

దేశవ్యాప్తంగా అన్ని మండల కేంద్రంలో జనవరి 6న స్కీం వర్కర్లతోపాటు ఆశా వర్కర్లు నిరసన చేస్తున్నట్లు జిల్లా వైద్యాధికారి డాక్టర్ రామ్మోహన్‌రావుకు బు ధవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆశా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జి. వెంకట్రామరెడ్డి, సిఐటియు జిల్లా కన్వీనర్ బలరాం మాట్లా డుతూ.. బడుగు బలహీన వర్గాలకు విద్యా, వైద్యం ఉపాధి ఆహారంతోపాటు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఈ సంక్షేమపథకాలను ప్రభుత్వాలు ప్రణాళిక బద్ధంగా నిర్వహించడం లేదని ఈ స్కీంలను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్కీంలకు బడ్జెట్ ప్రతి సంవత్సరం కొత్త విధిస్తున్నారని స్కీంలలో పనిచేసే ఉద్యోగ కార్మికుల సంక్షేమం గురించి పట్టించు కోవడంలేదన్నారు. స్కీంలపై స్కీంలలో పనిచేస్తున్న ఉద్యోగకార్మికులపై ప్రభుత్వాన్ని నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో జరుగు నిరసనలో పేట జిల్లావ్యాప్తంగా అన్ని మండలకేంద్రాలలో ఆశాకార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు భీమేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు ప్రారంభం చేయండి



నవ తెలంగాణ- ఊట్కూర్

మండలంలోని 23 గ్రామపంచాయతీలో నేటి నుండి ఉపాధి పనులు ప్రారంభం చేయాలని ఎంపీడీవో కాళ్లప్ప అన్నారు. బుధవారం మండలంలోని మండలపరిషత్ కార్యాలయంలో ఉపాధిపథకంపై సమీక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల నుండి ఉపాధిపనులు ప్రారంభం చేయాలని ఫీల్డ్‌అసిస్టెంట్లకు సూచించారు. ప్రతి ఒక్కరికీ ఉపాధిపనులు కల్పించాలని ఆదేశించారు. ప్రతిరోజూ ఉపాధి కూలీలకు కనీసం రూ. 250 రూపాయలు కూలి గిట్టుబాటు అయ్యేటట్లు పనులు కల్పించలని సూచించారు. ఉపాధి పనులు కల్పించే వాటిలో నిర్లక్ష్యం చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాళ్లప్ప, ఈజీఎస్ ఏపీవో ఎల్లయ్యతోపాటు ఫిల్అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ



నవతెలంగాణ -ధరూర్

మండలంలోని కాకులారంలో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.10 లక్షల వ్యయంతో ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ భూమి పూజచేసి పనులు ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలం గాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో విద్యారంగానికి పెద్దపీట వే శారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అన్ని విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలతో దీటుగా అన్ని సౌకర్యాలను కల్పించారన్నారు. పాఠశాలలో మౌలిక సదుపా యాలకు గ్రామంలోని పెద్దలు విద్యావంతులు పాఠశాల అభివృద్ధిలో భాగ స్వాములు కావాలన్నారు. ప్రహరీ గోడ నిర్మాణం పనులు త్వరగా పూర్తి చే యాలని కాంట్రాక్టర్లను సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు ప్రతాప్ గౌడ్, విజయ్, మండల సర్పంచులు సంఘం అధ్యక్షుడు రఘువర్ధన్‌రెడ్డి, కుర్వపల్లి సర్పంచ్ వాసు, నాయకులు రమేష్‌నాయుడు, నర్సింహులు, రామచందర్, జయన్న, మాజీ ఎంపీటీసీ వెంకటన్న, చిన్నయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



వతెలంగాణ -గట్టు

మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు రామన్ గౌడ్ తమ్ముడు భీమన్‌గౌడ్ మంగళవారం గుండెపో టుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రామ కృష్ణ రెడ్డి వారి స్వగృహం చేరుకుని ఆయన పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారితోపాటు లింగాపురం మాజీ సర్పంచ్ మహేశ్వర్‌రెడ్డి, బీఎస్‌పార్టీ, నాయకులు రాము నాయుడు, బజారి, గంగిమన్‌దొడ్డి వెంకటన్న, నవీన్‌చారి ఉన్నారు.

అపరిచిత వ్యక్తులపై అప్రమత్తంగా ఉండాలి: ఎస్సై

నవ తెలంగాణ -ఊట్కూర్

మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు స్థానిక ఎస్సై రాములు ఆధ్వర్యంలో పోలీస్ కళాబృందం వారు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, సైబర్ నేరాలు, మహిళలపై వేధింపులు, చదువుపై శ్రద్ధ తదితర అంశాలపై అవగాహన నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్సై రాములు మాట్లాడుతూ.. విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పై అప్రమత్తంగా ఉండాలని, కొత్త వ్యక్తులను నమ్మరాదని వారు ఎలాంటి వస్తువులు ఇచ్చిన తీసుకోవద్దన్నారు. ఎవరికైనా అయిన అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎవరైనా సైబర్ నేరాలకు గురైనట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930, డయల్ 100 ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్పందన హాజమ్మ, పోలీస్ కళాబృందం సభ్యులు, ఏఎస్ఐ శ్రీదేవి, సురేందర్‌గౌడ్, శేఖర్, లింగన్న తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యం పెంచడానికి తొలిమెట్టు

- డీఈవో గోవిందరాజులు



నవతెలంగాణ- నర్వ

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యం పెంచడానికి తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి గోవింద రాజులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని పాతర్చెడు ప్రాథమిక పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మండలంలోని పాతర్చెడు ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు, నోడల్ హెడ్మాస్టర్లతో నిర్వహించిన తొలిమెట్టు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ.. ఐదోతరగతి లోపు విద్యార్థులకు తెలుగు చదవడం రాయడం, కూడికలు తీసివేతలు వంటి కనీస సామర్థ్యంలేని విద్యార్థులకు తొలిమెట్టు అనే ప్రత్యేక ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం ద్వారా విద్యాబోధన ప్రారంభించి దాదాపు 45రోజులు కావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల్లో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొని వివిధ ప్రదర్శనలను ప్రదర్శించారు. వాటిలో మొదటి స్థానంలో నిలిచిన వారికి బహుమతులను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి లక్ష్మి నారాయణ, ఎంపీడీవో రమేష్ కుమార్, ఎంపీపీ జయారములు, టీఆర్ఎస్ నాయకులు కిరణ్ ప్రకాష్ రెడ్డి, మండల నోడల్ అధికారి రాజేష్, పెద్దకడమూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నర్సింహులు, పతేర్చేడ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్, సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, ఎంపీటీసీ శ్యామలాల్,ఆయా పాఠశాలల ప్రధానో ఉపాధ్యాయులు శివశంకర్ మల్లేష్, సత్యనారాయణ, శ్రీనివాసులు, సత్యన్నారాయణ రెడ్డి, సీఆర్పీలు రోజా, నర్సింహులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి

- మున్సిపల్ చైర్ పర్సన్



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్ పర్సన్

నవతెలంగాణ-అలంపూర్

ఈనెల 18 నుండి నాలుగు రోజులపాటు అలంపూర్ పట్టణంలో నిర్వహించనున్న కంటి వెలుగు కార్యక్రమం పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ మనోరమవెంకటేష్ కోరారు. బుధవారం ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పట్టణంలో కంటి సమస్యలు ఉన్న వారిని గుర్తించి కంటి వెలుగు కార్యక్రమానికి తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా అంగన్వాడీ సెంటర్ల ద్వారా అందజేస్తున్న పౌష్టికా హారాన్ని అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమవెంకటేష్ సూచించారు. బుధవారం పట్టణంలోని అంగన్వాడీ సెంటర్లను సందర్శించారు. సందర్భంగా ఆమె శ్యామ్ మ్యామ్ కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ద్వారా అందిస్తున్న పౌష్టికాహారమును, బాలామృతమును పరిశీలించారు. బాలింతలు, చిన్నారులు తప్పనిసరిగా తీసుకోవడం ద్వారా పౌష్టికాహార లోపాన్ని అధిగమించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశావర్కర్లు చిట్టెమ్మ, నాగేశ్వరమ్మ, ఏమేలమ్మ, భారతి, ఆయ మనమ్మ, అంజనమ్మ, విజయమ్మ, ప్రమీల, భారతి, పద్మ, శివలింగమ్మ, పద్మావతి పాల్గొన్నారు.

రైతులపై అక్రమ కేసులను ఎత్తివేయాలి

- అరెస్టుల తో పోరాటాన్ని ఆపలేరు
- ఇథనాయిల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ



నవతెలంగాణ- నర్వ

రైతుల వ్యవసాయ భూములకు నీటిని తీసుకువెళ్లడానికి వేసుకున్న పైపులను ధ్వంసం చేస్తూ అక్రమంగా చట్ట వ్యతిరేకంగా ఇథనాయిల్ కంపెనీ వారు కోయిల్ సాగర్ నీటిని కంపెనీకి వాడుకునేందుకు తీసుకెళ్తున్న పైపులైన్ పనులను అడ్డుకున్న రైతులపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ఆలిండియా కన్వీనర్ బండారి లక్ష్మయ్య, రాష్ట్ర కో -కన్వీనర్ చక్రవర్తి, జిల్లా కన్వీనర్ లక్ష్మయ్య, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా కన్వీనర్ జీర్గల్ నాగేష్ అన్నారు. బుధవారం కుమార్ లింగంపల్లి, చిత్తనూర్, రాంపూర్, ఎక్లాస్పూర్, కన్మనూరు గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించి పలు విషయాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. కాల్వకు పైపులైను వేసుకొని పంటలు పండించుకుని జీవనం కొనసాగిస్తున్నామని మా కడుపులు కొట్టొద్దని రైతులు విజ్ఞప్తి చేయడంతో పట్టించుకోకుండా ఒక సైతం ఇదే విషయాన్ని వివరించగా రైతులు లక్షలాది రూపాయలను నష్టం కలిగించారని ఆరోపిస్తూ 15 మంది మీద కేసులు నమోదు అయినట్లు పేర్కొనడం సరి కాదన్నారు. ఇథనాల్ కంపెనీ రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చడానికి ఏర్పాటు చేస్తున్నారో కావడం లేదని, రైతులకు నష్టం వాటిల్లే కంపెనీ నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కంపెనీని ప్రారంభిస్తే ఈ ప్రాంత రైతాంగానికి భవిష్యత్తులో అనర్థాలు ఎదురవుతాయన్నారు.రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని,కేసులను ఎత్తివేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. రైతులపై అక్రమ కేసులు బనాయించి, బెదిరించి వ్యవసారంగాన్ని ధ్వంసం చేస్తూ, సాగునీటిని వాతావరణాన్ని, కలుషితం చేయు తలపెట్టిన ఇతనాలు కంపెనీకి వ్యతిరేకంగా ప్రజలు ప్రజాస్వామిక వాదులు పెద్ద ఎత్తున పోరాడాలని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కుల నిర్మూలన పోరాట సమితి ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు డి చంద్రశేఖర్, పాలమూరు అధ్యయన వేదిక ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా కన్వీనర్ ఎం రాఘవచారి, నారాయణపేట జిల్లా కో కన్వీనర్ సుదర్శన్, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘ నాయకులు నాగరాజు, చిత్తనూర్, ఎక్లాస్పూర్, రాంపూర్ కన్మనూర్, తదితర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

పలు కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

కోయిల్‌కొండ మండలంలో రోడ్డు మధ్యలో బటర్ఫ్లై లైట్ల ఏర్పాటుకు ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి, మహబూబ్నగర్ కలెక్టర్ ఎస్ వెంకట్రావు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయ మరమ్మతు పనులు చేసేం దుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. లైట్ల బిగింపు పనులు తొందరగా పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణయ్య, బీఆర్ఎస్ నియోజకవర్గ కన్వీనర్ రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నూతన యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవ తెలంగాణ -కృష్ణ

యూటీఎఫ్ నూతన 2023 సంవత్సర క్యాలెండరులను డైరీ, స్టిక్కర్లను ఎంఈ వో లక్ష్మీనారాయణ, హెచ్ఎం నిజాముద్దీన్ ఆవిష్కరించారు. బుధవారం మం డలం లోని జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ మండల అధ్యక్షుడు నల్లేశివరాజ్, ప్రధానకార్యదర్శి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్ స్టిక్కర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం మాట్లాడుతూ.. యూటీఎఫ్‌తోనే ఉపా ధ్యాయుల సమస్యలు పరిష్కారమ వుతాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షుడు సోమనాథ్ రెడ్డి, నాగరాజ్, నాగభూషణ్, హనుమదాస్, అర్జున్, సూర్యకాంత్, మీరా కుల్కర్ణి తదితరులు ఉన్నారు.



రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను జారీ చేయాలి

నవతెలంగాణ -కృష్ణ

భారత రాజ్యాంగం కల్పించిన రిజర్వేషనులను సంరక్షించుకోవాలని మాదాసి, మాదారి కుర్వ మక్తల్ నియోజకవర్గం అధ్యక్షుడు వెంకటయ్య అన్నారు. బుధవారం మండలంలోని క్షీరాలింగేశ్వర ఆలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు మాదాసి, మాదరి కుర్వలకు తగిన ప్రాధాన్యతలిచ్చి వారి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా మాదారి, మాదాసి కుర్వలకు ఎస్సీ ధ్రువీకరణ పత్రం జారీ చేయాలని రాష్ట్రవ్యాప్తంగా పోరాటం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకో వడంలేదని విమర్శించారు. ఇప్పటికైనా తమ న్యాయమైన డిమాండ్లను అమలు చేసేవిధంగా మనం ఐక్యంగా పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గొర్రెల సహకార సంఘం అధ్యక్షుడు టీ నాగరాజ్, మక్తల్ ఉపాధ్యక్షుడు పూజారిరాజు, ప్రధాన కార్యదర్శి కే లింగప్ప, మండల అధ్యక్షుడు మహాలింగా, స్థానిక ఉపసర్పంచ్ అంజనమ్మసురేష్, ఉపాధ్యక్షుడు బసవరాజ్, కార్యదర్శి సిద్ధరాం, గ్రామ అధ్యక్షుడు లక్ష్మణ్, బాల్రాజ్, మాలప్ప, హనుమంతు తదితరులు ఉన్నారు.



టీఎల్ఎం మేళతో కొత్త బోధన ఆవిష్కరణలు



నవ తెలంగాణ -కృష్ణ

రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలనుసారం తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా మండలంలో బుధవారం నిర్వహించిన మండలస్థాయి బోధన (టీఎల్ఎం) మేళ విజయవంతమైందదని ఎంఈవో అధికారి లక్ష్మీనారాయణ, ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి రాజేశ్వర్ అభిప్రాయపడ్డారు. మండల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన టీఎల్ఎం మేళను ప్రారంభించి వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు ప్రదర్శించిన నమూనాలను పరిశీలించారు. విద్యార్థులు వినడం ద్వారా ఊహాజనితంగా కాకుండా వాస్తవంగా కళ్లతో చూసి చెవితో స్పర్శించడం ద్వారా నేర్చుకునేది తొందరగా ఎక్కువ కాలం గుర్తుంటుందన్నా రు. అందుకు ఈ బోధనోపకరణాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఉపా ధ్యాయులు కాలాన్నికానుగుణంగా సమాజంలో వచ్చే మార్పులకు అనుగు ణంగా నూతన బోధనా విధానాలను ఎప్పటికప్పుడు సమీక్షించుకో వాలన్నారు. ఈ సమావేశంలో మంచి నమూనాలను ప్రదర్శించిన శ్యామల ఈవీఎస్ లో ప్రథమ స్థానాన్ని పొందినట్లు దేవేంద్రమ్మ, సూర్యకాంత్ ద్వితీయ స్థానాలు సా ధించారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి రాజేశ్వర్, హెచ్ఎంలు నిజాముద్దీన్, తీర్పుదారులుగా సి నాగరాజ్, సంతోష్, ఉపాధ్యాయులు సిద్ధప్ప, దండు శేఖర్, క్షిరలింగప్ప, సీఆర్పీలు, గ్రామ సర్పంచులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



నవతెలంగాణ- ధరూర్

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధవార్డులకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎంరిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి పంపిణీ చేశారు. సరస్వతికు చికిత్స నిమిత్తం రూ. 60వేల చెక్కును, అబ్దుల్ రజాక్‌కు చికిత్స నిమిత్తం రూ. 60 వేల చెక్కును, నరేష్‌కు రూ. 22000 రూపాయలు చెక్కును, అదే విధం గా మల్దకల్ మండలం శేషంపల్లికి చెందిన సుదర్శన్ రెడ్డికు చికి త్స నిమిత్తం రూ. 18వేల చెక్కులను అందించారు. అదేవిధంగా కేటీదొడ్డి మం డలానికి చెందిన తాయప్పకు చికిత్స నిమిత్తం రూ. 14వేల చెక్కును అందిం చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీయస్ కేశవ్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చెన్నయ్య, జెడ్పీటీసీ రాజశేఖర్, మండల అధ్యక్షుడు ఉరుకుందు, రైతు బంధుసమితి అధ్యక్షుడు హనుమంతు, సర్పంచ్ ప్రతాప్, నాయకులు వీరన్న, యుగంధర్ గౌడ్, రిజ్వాన్, వీరేష్ సీతారాములు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మొక్కను రక్షించుకోవాలి

నవ తెలంగాణ -ఊట్కూర్

హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతి మొక్కను తమ బాధ్యతగా భావించి రక్షించుకోవాలని ఎంపీడీవో కాళ్లప్ప అన్నారు. మండల కేంద్రమైన ఉట్కూరు చెక్ పోస్ట్ నుండి నారాయణ పేట కు వెళ్లే రహదారి పక్కన ఉన్న మొక్కలకు బుధవారం ఎంపీడీవో నీరు పోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ మొక్కలను రక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.

12 మంది బాల కార్మికులకు విముక్తి



నవతెలంగాణ -నారాయణపేట టౌన్

ఆపరేషన్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా బుధవారం ప్రత్యేక పోలీస్ బృందం నారాయణపేట జిల్లా కేంద్రంలో 12 మంది బాల కార్మికులకు విముక్తి కల్పించినట్లు తెలిపారు. బాల కార్మికులు వివిధ పనులలో మెకానిక్, హెూటల్స్, భవన నిర్మాణ ప్రాంతాలలో పనులు నిర్వహిస్తుండగా వారిని గుర్తించి బాల కేంద్రానికి తరలించినట్లు తెలిపారు. అనంతరం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులకు బాల కార్మికులను అప్పజెప్తామని అన్నారు. బాల కార్మికుల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తామని అన్నారు. ఎక్కడైనా బాల కార్మికులు పనిచేస్తున్నట్లు తెలిసినచో పోలీసులకు సమాచారం ఇవ్వాలని లేదా డయాల్ 100 కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు.

వాసవీ క్లబ్ వనిత క్లబ్ కమిటీల నియామకం



నవ తెలంగాణ -వెల్దండ

మండల వాసవీ క్లబ్, వనితక్లబ్‌ల కమిటీలను బుధవారము ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వాసవీక్లబ్ అధ్యక్షుడిగా బాదం పాండువనిత, క్లబ్ అధ్యక్షుడిగా సక్కుబాయ్ నియమకమయ్యరు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌవర్నర్ రామకృష్ణ, వీసీఐ డైరక్టర్ కల్వ హరికృష్ణ, జిల్లా క్యాబ్ కార్యదర్శి ప్రవీణ్, రీజియన్ చైర్మన్ ఇరివేంటి రమేష్ , రమేష్, నీలలింగమ్, గోపాల్, శంకర్ కల్వకుర్తి అధ్యక్షుడు శ్రీనివాస్, పూరిరమేష్, రాఘవేందర్, నాగరాజు, సంతోష్, కిరణ్ పాల్గొన్నారు.

ఏవోకి వినతి పత్రం అందజేత

నవతెలంగాణ- ధరూర్

బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఫోన్ ట్యాంపరింగ్ చేస్తూ వ్యక్తిగత సమాచార దోపిడీ, నేరానికి పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఎస్పీ ఆధ్వర్యంలో ఏవోకి వినతిపత్రం అందజేశారు. జిల్లా కేంద్రంలో బీఎస్పీ నాయ కులు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ చట్టాలకు విరుద్ధంగా పని చేస్తూ నేరాలకు పాల్పడుతున్న వ్యక్తులపై సుప్రీంకోర్టు జడ్జితో ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా ఉపా ధ్యక్షుడు మణికుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రేపల్లెరాజు, నియోజకవర్గ ఇంచార్జి ధరూర్ సింగల్ విండో చైర్మెన్ సీసాల వెంకటరెడ్డి, రాజు, మండల అధ్యక్షుడు వాసు, తిరుపాల్ , చింతరేవుల ముని, అనిల్, రాము, కుమార్ పాల్గొన్నారు.